# విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | చీఫ్ ఎడిటర్ | 3 |
| మా తల్లిదండ్రులు | శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు, నెల్లూరు | 4 |
| కొడవటికంటి రచనలు | హన్నాకృప డెస్క్ | 5 |
| నిన్నటి దినము | హన్నాకృప డెస్క్ | 6 |
| గిద్యోనీయులు | శ్రీ ముద్దా సామ్యేల్ విల్సన్, నెల్లూరు | 7 |
| ఇంగ్లాండులోని హింసలు | హన్నాకృప డెస్క్ | 8 |
| సాక్ష్యము | హన్నాకృప డెస్క్ | 10 |
| హెచ్.ఐ.వి. | హన్నాకృప డెస్క్ | 11 |
| సత్యము మనలను... | శ్రీమతి విద్యావతి ప్రసాద్, విజయవాడ | 12 |
| విశ్వాసము... | కొడవటికంటి | 16 |
| మార్చి నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 19 |
| ప్రైస్ ది లార్డ్... | కొడవటికంటి | 20 |
| నా ఏడ్పును- ఆనంద... | యస్.తాయప్పన్ | 22 |
| వాక్యంలోని వనితలు | శ్రీమతి దానం మెర్సీ ఇశ్రాయేలు | 24 |
| Desciples of Jesus | Mrs. Sarojini | 26 |
| సేవ అవకాశము | హన్నాకృప డెస్క్ | 27 |
| యేసుకథ | కొడవటికంటి | 28 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లోపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **193310100003891**

బ్రాంచి నెం. : ఆంధ్రాబ్యాంక్

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర

# HANNA KRUPA ®

## Christian Devotional Monthly Magazine


సంపుటి : 15 సంచిక : 8/2013

ప్రభువగు యెహోవాయే నాకు బలము

క్రమ సంఖ్య : 164



Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI, Ongole

Hon. Editor :

**Dr. Z.C. Devadanam,**

Former Treasurer, National Council of Churches in India, Kurnool

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Joint Director - Pay & Accounts, Hyderabad

**Mr. Nimmagadda Bindhu Sudheer,M.CA.**

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt. Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta) Nageswari Bhaskar, M.Sc.,H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A.,B.Sc,B.Ed. Rtd.H.M., Markapuram

**Office Incharge : K. Vani Jessi, Ongole**

# జీవనమంతయు...



తెల్లవారినప్పుడు యాకోబు లేచి తాను తలగడగా చేసిన రాయిని తీసుకొని దానిని స్థంభముగా నిలిపి రాతి కొనమీద నూనె పోసెను. మరియు అతడు ఆ స్థలమునకు బేతేలు అను పేరు పెట్టెను. ...నేను తిరిగి నా తండ్రి ఇంటికి క్షేమముగా వచ్చునట్లు దేవుడు నాకు తోడై ఉండి నేను వెళ్ళుచున్న ఈ మార్గములో నన్ను కాపాడి ఆహారమును ధరించుకొనుటకు వస్త్రములును నాకు దయచేసిన యెడల యెహోవా నాకు దేవుడై యుండును. మరియు స్థంభముగా నేను నిలిపిన ఈ రాయి దేవుని మందిరమనబడును. మరియు నీవు నాకిచ్చు యావత్తులో పదియవవంతు నిశ్చయముగా నీకు చెల్లించెదనని మ్రొక్కుకొనెను.

యాకోబుకు 16 సంవత్సరములు వచ్చే వరకు తన ఒక్కగానయిన కుమారుడు ఇస్సాకు దగ్గర నివశించే అబ్రాహాముగారి గుడారములో జీవించాడు.

యాకోబు సాధువై గుడారములో నివశించు చుండెను.

యాకోబుకు తన విశ్వాస జీవితములో ఎదురైన అన్ని శోధనలను అబ్రాహాము వివరించి ఉన్నాడు. అమ్రాపేలు, అర్యోకు, కదొర్లాయెమెరు, తిదాలు అనే రాజులతో ఎలాగు యుద్ధము చేసినది వివరించెను ఆది. 14:1.

రాజులను సంహారము చేసి వస్తున్న అబ్రాహామును ఎవడు కలుసుకొని ఆశీర్వదించెనో, అన్నింటిలో దశమ భాగము ఎందుకిచ్చాడో యాకోబుకు వివరించి చెప్పలేదా? హెబ్రి 7:1.

ఇప్పుడు ఆ యాకోబు ఒంటరిని – అన్న వలన అయిన భయముతో ఒంటరిగా దేవునికి ప్రార్ధనచేసేటప్పుడు

అది.32:10 నా చేతి కర్రతో మాత్రమే ఈ యోర్దాను దాటితిని. ఇప్పుడు నేను రెండు గుంపులైతిని అని ప్రార్ధన చేస్తున్నాడు.

అలా యాకోబు తన తండ్రి దీవెనతో ఒంటరిగా నిద్రించినపుడు తనతాత విశ్వాస జీవితం గుర్తుకు వచ్చి ఉండాలి. తాత అబ్రాహాము జీవితమంతా యాకోబుకు తెలుసు.

అందుకని దేవునికి దశమభాగము ఇచ్చే విషయములో ఓ ఒడంబడిక చేసుకుంటున్నాడు. తన బ్రతుకు తెరువు తెల్లార్చవలసిన దేవుడు తనకు ఆహారం ఇచ్చే దేవునికి వస్త్రము ఇచ్చే దేవునికి తను పదవ భాగము ఇవ్వటమేమిటి?

మనం ఎవరిదగ్గరయినా పనిచేస్తున్నప్పుడు ఆ పనికి తగిన ప్రతిఫలము కంటే ఎక్కువగా సొమ్ము మనకు ఆయన ప్రేమతో ఇస్తే ఆ ఇచ్చిన దానిలో పదవవంతు అతనికి చెల్లిస్తామా? ఒక వేళ చెల్లిస్తే అందరు నవ్వుకోరా? అయితే ఇక్కడ దేవుడు దశమభాగము, స్వేచ్ఛార్పణలు, కృతజ్ఞతార్పణలు కూడా మనలను చెల్లించమంటున్నాడు? నా మందిరములో ఆహారముండునట్లు తీసుకొని రమ్మంటున్నాడు.

ఎలీషా శిష్యులు భోజనమునకు కూర్చుంటే – మన దగ్గర ఉన్న రొట్టెలు వీరికందరికి సరిపోవని చెప్పారు. అయితే జనులు తినగా మిగులుతుంది అన్నారు. అలానే జరిగింది.

అటువంటప్పుడు దేవుడు మనలను ఎందుకు ఇవ్వమంటున్నాడు? మన సంఘాన్ని ఆ సంఘములో బీదలను ప్రపంచమంతటా రోగులను అందరినీ పోషించగల శక్తి గల దేవుడు మనలను ఎందుకు అడుగుతున్నాడు?

ఈ లోకములో మానవునికి ఇద్దరే యజమానులు. ఒకరు సృష్టికర్త అయిన దేవుడు, రెండవది సృష్టిలో ప్రతి దానిని కొనగల శక్తి గల డబ్బు.

దశమభాగము దేవునిని మనిషిని బంధించే బంధము. దేవుని ఆజ్ఞ అయిన దేవునికివ్వవలసిన దానిని

**తరువాయి భాగం 9వ పేజీలో**

# మా తల్లిదండ్రులు

## (కీ.శే. గూటం జాన్ తాతయ్య, రోబీనమ్మ గారలు)

- శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు, నెల్లూరు

దైవభక్తిగల తల్లిదండ్రులుండడం పిల్లలకు ఆశీర్వాదం, మహాభాగ్యం తల్లిదండ్రుల పుణ్యఫలాలు పిల్లలే కదా అనుభవిస్తారు! ఆ భాగ్యము , ఆ ఆశీర్వాదము వారి పిల్లమైన మాకు దక్కింది. మాతో అందరూ యే లోటూ లేకుండా ఇబ్బందీ కలుగకుండా జీవించ గలుగుతున్నామంటే అది తప్పక మా తల్లిదండ్రులు మా కొరకు చేసిన ప్రార్థనలే కాక వారి గొప్పసేవా ఫలితం కూడా! మీ ప్రయాసము ప్రభువు నందు వ్యర్థము కాదని యెరిగిన వారై... ప్రభువు కార్యాభివృద్ధి యందు ఆసక్తులై (1కొరింథి 15:58) ప్రభువు కొరకు శ్రమ పడినందున ఆ ఆశీర్వాదాలు మాకు లభించాయి. మా అమ్మ ప్రార్థన యెపుడూ సామె 30:8 వాక్యము ననుసరించి ఉండేది. "పేదరికమునైనను ఐశ్వర్యము నైనను నాకు దయచేయకుము తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము..." ఎక్కువగా ఇమ్మని ఎప్పుడూ ప్రార్థించేది కాదు. అమ్మకు ప్రార్థన గట్టిగా చేయడం అలవాటు గనుక మనుమలు అది విని - అలా ఎందుకు చేస్తావు? ఎక్కువగా ఇమ్మని అడుగు అని అనేవారు. అమ్మ ప్రార్థన అదే! అందుకే మాకు అతిగా లేకపోయినా అవసరమైనంత నిండుగా మాత్రం ఎప్పుడూ ఉంటుంది. దేవుడు మమ్మల్ని ఎప్పుడూ విడువలేదు.

ఇహలోక సంబంధమైన ఆశీర్వాదములే కాక ప్రభువు సేవలో మా అందరి కుటుంబాలూ సాగిపోవడం. మాకు మరింత గొప్ప ఆశీర్వాదం. ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా ప్రభువు పరిచర్యలో ఉండడం మా తల్లిదండ్రుల ప్రార్థనా ఫలితమే. మా తల్లిదండ్రుల ప్రార్థనా ఫలితంగా వారి పిల్లలూ మనుమలూ కూడా సేవాసక్తి కలిగి ఉండడం దేవుని కృప. ఇలాంటి సేవాసక్తి కలిగిన, ఆశీర్వాదకారకులైన తల్లిదండ్రులను మాకు అనుగ్రహించిన దేవునికి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో మేమూ, మా పిల్లలూ, పిల్లల పిల్లలూ సేవించడానికి పరిశుద్ధాత్ముడు మాకు తోడ్పడాలని మా హృదయ వాంఛ. నాన్నగారు 1963 ఆగష్టు 20వ తేది దేవుని సన్నిధికి వెళ్ళిపోయారు. ఆ తరువాత అమ్మ నాన్నగారు లేకుండా 36 సంవత్సరాలు జీవించి దైవసేవ చేస్తూనే 1999 జూలై తేది ప్రభువు సన్నిధికి వెళ్ళింది. దేవుని సేవకులుగా పేరొందిన మా తల్లిదండ్రులు మాకు ఆశీర్వాదకారుకులుగా ఉండడం మా భాగ్యం.

**లెక్క అప్పగించవలెను - రోమా 14:12 (అమలాపురం, తూర్పు గోదావరి. తేది - 21.6.1931)**

"మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క అప్పగించవలెను." రోమా 14:12. ఈ వాక్యము నాలుగు భాగములుగా విచారించెదము.

**1.** లెక్క అప్పగించవలెను. **2.** అది "దేవునికి" అప్పగించ వలెను. **3.** "ప్రతివాడు" అప్పగించవలెను. ఒకడును తప్పించుకొనడు. **4.** తన్ను గురించి అప్పగించవలెను - ఇతరుల లెక్క కాదు.

**1. లెక్క అప్పగించవలెను :** లోకములో ప్రతిదానికి లెక్క అప్పగించడమనేది ముఖ్యము. జమాఖర్చులు లేని ఏ వ్యాపారమూ వృద్ధికి రాలేదు. ప్రతిదానికి లెక్క అప్పగించ వలెను. మనుష్యుడు తనకు అప్పగించబడిన ప్రతి కార్యము నకు లెక్క అడగబడుతుంది. గనుక ప్రతి సంగతికి జవాబు చెప్పవలసియున్నది. అయితే మనము అప్పగించవలసిన లెక్క ఏది? మనుష్యుడు లోకములో పుట్టినది మొదలు చనిపోతే వరకు తాను చేసిన, చూచిన,, తలచిన, పలికిన, ప్రతిదానికి లెక్క అప్పగించవలెను. ప్రతిదాని గురించి లెక్క చెప్పవలసి ఉంటుంది. ప్రతి సంగతి మంచిదేగాని, చెడ్డదే గాని, తీర్పులోనికి తెచ్చును. ప్రసంగి 12:14

**క్రియలు :** రోమా 2:6 ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. నీవు రహస్యముగా చేస్తున్నా ననుకున్న ప్రతి క్రియకు లెక్క అడగబడుతుంది. లోకమంతటా సంచారము చేయు ఏడు నేత్రములు మీ ప్రతి క్రియను చూచును గదా! గనుక అడగబడని ఒక కార్యమైననూ ఉండదు.

**మాటలు :** మత్తయి 12:36 మనుష్యులు పలుకు ప్రతి వ్యర్థమైన మాటను గూర్చి విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుంటుంది. ఎన్ని వ్యర్థమైన మాటలు పలుకుచున్నారు.

ఎన్ని అబద్ధములు, ఎన్ని మోసపు మాటలు, ఎన్ని కృత్రిమ మాటలు, ఎన్ని దూషణ మాటలు, మీరు దినదినము పలుకుచున్నారో, ఆ ప్రతి దానికొరకు లెక్క అప్పగించవలెను.

ఎఫెసి - 5:4 మనము కృతజ్ఞాతావచనమే పలుకవలెను. కొలస్సి - 4:6 మీ సంభాషణ ఉప్పు వేసినట్టు ఎల్లప్పుడు రుచి గలదిగాను కృపాసహితముగాను ఉండవలెను.

**2. వీటన్నిటిని గురించి ఎవరికి అప్పగించవలెను. దేవునికి అప్పగించవలెను.**

లోకములో ప్రతి ఏర్పాటుకు యజమానులు గలరా? వారికి వారి లెక్కలప్పగించవలెను. గాని, నీ కప్పగించబడిన దానికి దేవునికి లెక్క అప్పగించవలెను. ఒకవేళ మనుష్యులను మోసము చేయగలవు. గాని హృదయ రహస్యములను ఎరిగిన దేవుని మాయ చేయలేవు గదా! నీ లెక్క క్రమముగనప్పగించి తీరవలెను.

**3. ఎవరు ఈ లెక్క అప్పగింపవలెను? ప్రకటన 20:11-13, 22:12, ప్రతి వాడు అప్పగించవలెను?**

చిన్నవాడు, పెద్దవాడు, ప్రతి స్త్రీ అననేల (ఇక్కడ కూడిన) ప్రతివాడు తాను చేసిన ప్రతి దాని విషయము దేవునికి లెక్క అప్పగింపవలెను. ఒకవేళ చిన్నలు తప్పించుకొనలేరు. పెద్దలు, పాదిరులు, మిషనేరీలు సహా తప్పించుకొనలేరు. అందరు ప్రతివారు దేవునికి లెక్క అప్పగించవలసినదే గాని, ఎవరి లెక్క అప్పగించవలెను?

**4. తన్ను గురించి అప్పగించవలెను:** ఇతరులను గురించి గాని, ఇతరుల పనులను గురించి గాని, లెక్క అప్పగించుట సులభమే గాని, తన్ను గురించి లెక్క అప్పగించుట చాలా భయంకరమైన సంగతి. ప్రతివాడు తన్ను గురించి దేవునికి లెక్క అప్పగించవలెను. నిన్ను గురించి నీవు ఏమి లెక్క అప్పగించెదవో సిద్ధపడుము. మీ లెక్కలు సిద్ధపరచుకొని ఆయన సన్నిధికి రెండి. ఆమోసు 4:12. తలాంతుల లెక్క జ్ఞాపకము తెచ్చుకొనుడి. మత్తయి 25:14-30. ఒక తలాంతు పుచ్చుకొన్నవాడు తన లెక్కనెటులప్పగించినాడో చూడుడి. వాని గతి ఏమాయెనో చూడుడి. నీ లెక్క అప్పగించినపుడు నీ గతి యేమగునో, నీ లెక్క ఎట్లు అంగీకారమగునో ఆలోచించుము. నీవు చేసిన క్రియలను గురించి, పలికిన పలుకులను గురించి, చేసిన మోసములను గురించి, దూషణములను అప్పగించుటకు సిద్ధపడుము. మనలో ప్రతివాడును, తన్ను గురించి దేవునికి లెక్క అప్పగించవలెను తప్పదు. గనుక ప్రియులారా! భయపడి దేవుని కుమారులముగా జీవించుదుము గాక!

# కొడవటికంటి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | - 40రూ. |
| 2. | జప్నత్పనేహు | - 45రూ. |
| 3. | ఆసెనతు | - 65రూ. |
| 4. | అపోస్తలుడు | - 60రూ. |
| 5. | బర్నబా | - 30రూ. |
| 6. | తిమోతి | - 40రూ. |
| 7. | నా చిత్తానుసారుడు | - 110రూ. |
| 8. | గుంట నుండి మింటికి | - 50రూ. |
| 9. | విశ్వాసంలో ఓ మెట్టు | - 60రూ. |
| 10. | విశ్వాసంలో మరో మెట్టు | - 65రూ. |
| 11. | తోటలో పనివాడు | - 20రూ. |
| 12. | గోత్రకర్త | - 50రూ. |
| 13. | నా కుటుంబము | - 25రూ. |
| 14. | నా దూత | - 50రూ. |
| 15. | నా కుమారి | - 60రూ. |
| 16. | నా స్నేహితుడు | - 50రూ. |
| 17. | అంత్యదినములలోని యదార్థ ప్రవక్త | - 50రూ. |
| 18. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | - 65రూ. |
| 19. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | - 65రూ. |
| 20. | ప్రయాణంలో ఓ మజిలి | - 65రూ. |
| 21. | నాజరు (నమ్మోను జీవిత చరిత్ర) | - 65రూ. |
| 22. | సువార్తలలోని యేసుకథ | - 75రూ. |
| 23. | యేసుకథ రెండవ భాగం | - 75రూ. |
| 24. | యేసుకథ మూడవ భాగం | - 75రూ. |
| 25. | జీవనమంతయు | - 40రూ. |
| 26. | టాల్‌స్టాయ్ కథలు 1 భాగము | - 65రూ. |
| 27. | టాల్‌స్టాయ్ కథలు 2వ భాగము | - 65రూ. |
| 28. | ఓ చినుకునవుతా... | - 30రూ. |
| 29. | పరలోకము - నరకము | |
| 30. | విశ్వాసము విజయము | |

# నిన్నటి దినము

సూర్యుడు అస్తమిస్తే క్రొత్త రోజు మొదలవు తుంది. అది బైబిలు లెక్క అస్తమయము కలుగగా ఒక దినమాయెను. అస్తమయము ఈ రోజును నిన్నటి దినముగా మారుస్తుంది. మనము నిన్నటి వారమే. ఈ రోజు బ్రతికి ఉన్నాము. అంటే నిన్నటి దిన జ్ఞాపకాలతో జీవిస్తాము. నిన్నటి దిన జ్ఞాపకాలు మనల్ని వెంటాడుతూ ఉంటాయి. అవి మన రేపును కూడా వెంబడిస్తాయి. చేదు అయనా తీపి అయినా మంచి అయినా చెడు అయినా మన ఈ దినములో పని చేస్తుంటాయి. మనం వాటిని తప్పించుకో లేము. ఒకేవేళ నిన్నటి దినము మన జ్ఞాపకములు లేకుండే స్థితికి మనం వస్తే మనల్ని పిచ్చివాళ్ళు అంటారు. కాలం గడిచే కొలది నిన్నటి దినాన్ని కొంతమాత్రమే మనం మరచిపోతాము.

యేసుప్రభువు తన ప్రసంగాలలో రేపటిని గూర్చి చింతించవద్దు అన్నాడు. ఆలోచింపవద్దు అనలేదు. ప్లాను చేయవద్దు అనలేదు. ఆయన ప్రసంగాలలో పాత నిబంధన లోని ఎన్నో దినాలను గురించి జ్ఞాపకము ఉంచుకున్నాడు. నిన్నటి దినాలు అవి మనకిచ్చిన పాఠాలు చాలావరకు మన జీవితాల్ని నడిపిస్తాయి. దేవునికి వేయి సంవత్సరాలు నిన్నటి దినమువలె ఉన్నవి. అంటే ఆదాము ఆరు రోజుల క్రితము వాడు. అబ్రాహాము నాలుగు రోజుల క్రిందటి వాడు. దావీదు మూడు రోజుల క్రిందటివాడు. పౌలు, పేతురు, యోహాను రెండు రోజుల క్రిందటి వారు. ఆది క్రైస్తవులు అందరూ ఒకరోజు క్రిందటివారు. అవి మనము భావిస్తే మనము వారికంటే దగ్గరలో ఉన్నామా అనిపిస్తుంది. అనిపించటం కాదు అది నిజము కూడా.

ఆదాము నుండి హతసాక్షి అయిన్ స్టెయిన్ వరకు ఒక కాల కొలతబద్ద పెట్టి – పైవిధముగా విభాగిస్తే వారందరూ మనతోటి వారు మన తరం వారు అని, వారి జీవితాలకి హృదయాలకి దేవునితో వారి సంబంధాలు ఎడబాటు అయిన దినములు మనకు ఎంతో కనువిప్పు కలిగించి నేటి దినమున మన జీవితాలు దేవునితో ఎట్టి సంబంధము కలిగిఉన్నాయో మనకు అర్థం అవుతుంది. ఎంతో సంతోషం కలుగుతుంది. అబ్రాహాము లోతు కొరకు గాజాడిన సంగతి, మోషే తనను కనాను దేశములోని రానిమ్మని బ్రతిమాలు తుంటే యెహోవా దేవుడు 'చాలును ఇక ఈ సంగతిని గూర్చి నాతో మాట్లాడవద్దని' ఒక మనిషి ఇంకొక మనిషితో మాట్లాడినట్లు మాట్లాడడం ఇవన్నీ నిన్నటి దిన విశేషాలే. మనము నిన్నటి వారమే. మనకు ఏమి తెలియదు అంటే పూర్వము జరిగిన విషయాలు తెలియవు.

భూమి మీద మన దినములు నీడవలె ఉన్నవి. ఎంత వేగంగా పెరిగామో అంత వేగంగా తరిగిపోతున్నాము. అందుకే "మునుపటి తరమువారి సంగతులు విచారించుము, వారి పితరులు పరిశీలించిన దానిని బాగుగా తెలుసు కొనుము". వారు పరిశీలించారు. శ్రమించిన దానిని క్షుణ్ణంగా తెలిసికున్నారు. "వారు నీకు బోధించుదురు గదా. "దివారాత్రము దానిని (బైబిలు) ధ్యానించువాడు ఆకువాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనే ఉండును". యేసు ఫలములు వెదక వచ్చినపుడు ఫలములు ఉంటాయి.

తరము వెంబడి తరము గతించిపోవును. ఎల్లప్పుడు భూమి మీద ఒక తరము ఉంటుంది. కాని అందు జీవించిన వారందరు మిగిలిన జీవరాసులవలెనే మరువ బడతారు. పితరులకు ప్రతిగా నీ కుమారులుందురు" భూమియందంతట నీవు వారిని అధికారులుగా నియమించెదవు. తరములన్నిటను నీ నామమును జ్ఞాపకముండునట్లు నేను చేయుదును" అని ప్రభువు వాగ్దానమిచ్చియున్నాడు.

మనుష్యులు – తరువాత తరమువారి వలన మరువబడకూడదని ఎన్నో ఎన్నో కట్టడాలు కట్టించారు. శిలలు చెక్కించారు. కాని వారితో వారి క్రియలు కూడా నిన్నటి దినముననే మరువబడ్డాయి. మొదట మానవుడైన ఆదాము నుండి నేటి స్టెయిన్స్ వరకు మధ్యకాలములో దేవునితో ప్రతిదినము నడచిన వారిని నిన్నటి దినము అన్ని దినములలో మానవులు జ్ఞాపకం ఉంచుకునేలా దేవుడు దీవిస్తాడు. 'అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు. అక్కడ రాత్రి లేనందున అస్తమయమును ఉదయమును ఉండవు. నిన్నటి దినమనునది ఉండదు". **ఆమేన్.....!**

# గిద్యోనీయులు

**దేవుడు ముట్టినప్పుడు - స్వస్థత సంపూర్ణమగును :**

కృష్ణగిరి వాస్తవ్యుడైన శరవణన్ నడి వయస్కుడు అతను చాలా కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుచున్నాడు. సంపూర్ణమైన కిడ్నీ పరీక్షలుచేసి మందులు వ్రాయించుటకు గాను అతన్ని చెన్నైలోని జనరల్ హాస్పిటల్‌కు పంపించారు.

జనరల్ ఆస్పత్రిలోని వైద్యులు సంపూర్ణమైన పరీక్షలు చేశారు. వారంతా కలసి తేల్చినదేమంటే కిడ్నీ ఆపరేషన్ చేసి మార్పిడి చేస్తేనే కాని శరవణన్ బ్రతకడు అన్నారు. కిడ్నీ మార్పిడికి కిడ్నీ ఇవ్వగల దాత కొరకు వెదకటం - ఇంకా ఆపరేషన్ చేయటానికి ఆపరేషన్‌కి తారీఖు కూడా నిర్ణయించారు.

శరవణన్ కుటుంబములోని వారంతా దిగులు పడిపోయారు. మొత్తం ఆపరేషన్‌కు మందులు కొన్ని లక్షల రూపాయలు కావాలి. వారికి ఏమీ తోచలేదు. శరవణన్‌కు మానసిక ఒత్తిడి ఎక్కువయింది.

మద్రాసు నార్తు కేంపు నుండి గిద్యోనీయులు బయలుదేరి జనరల్ ఆస్పత్రిలో క్రొత్త నిబంధనలు పంచుతూ ఉన్నారు. వారు శరవణన్ ఉన్న వార్డుకు వచ్చి బ్లూరంగు అట్ట ఉన్న క్రొత్త నిబంధన ఒకటి అతనికి ఇచ్చి ఈ గ్రంథం చదువు దేవుడు నీ జీవితంలో ఆశ్చర్యకార్యములు చేయగలడు అన్నారు.

డాక్టర్లు అతని ఆపరేషన్ తారీకును అనేక కారణాల వలన వాయిదాలు వేస్తూ వచ్చారు. ఆపరేషన్ సమయము వాయిదాల మీద వాయిదాలు పడడంతో శరవణన్ తన దగ్గరున్న బ్లూరంగు అట్ట ఉన్న క్రొత్త నిబంధన చదవటం ప్రారంభించాడు. రెండువారాలు ఆ విధంగా చదివిన తరువాత అతనికి దేవుడు తన జీవితంలో అద్భుతము చేయగలడనే ధైర్యం కలిగింది. అందువలన ఇంకా ఎక్కువగా క్రొత్త నిబంధన చదువసాగాడు. అతనికి యేసు ప్రభువు నందు పూర్తి నమ్మకము కలిగినది. ఆయన ఈ లోకమునకు పాపులకు దండన తప్పించడానికి వచ్చాడని నమ్మాడు. యోహాను సువార్త 3:16-19 చదివినప్పుడు దేవునికి పూర్తిగా లోబడి తన పాపములన్నియు ఒప్పుకోవా లని తీర్మానించుకున్నాడు. యేసుప్రభువు చేసిన అద్భుతము లకు ఆశ్చర్యపోయి గ్రంథములోని ప్రతి ఆశీర్వాదము, దీవెనల కొరకు విశ్వాసముతో ప్రార్థించసాగాడు.

అప్పుడు ఇంతకుముందు లేని శక్తి తనలో ప్రవేశించినట్లు గ్రహించాడు. ఈలోగా అక్కడి వైద్యులు శరవణన్ శస్త్ర చికిత్స కోసం సమయము నిర్ణయించి అందుకుగాను అవసరమైన పరీక్షలన్నింటిని వ్రాశారు. శరవణన్ శరీరములో వారు చేసిన పరీక్షలన్నిటిలోను శారీరక స్వస్థత కలిగియుండటం చూసి ఆశ్చర్యపోయారు. అతని రెండు కిడ్నీలు సహజముగా పనిచేస్తున్నాయని ఆపరేషన్ అవసరము లేదని చెప్పారు.

అప్పుడు శరవణన్ యేసుప్రభువు తనను స్వస్థపరిచాడని డాక్టర్లతోను, తన కుటుంబ సభ్యులతోను బహిరంగముగా చెప్పసాగాడు. హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన శరవణన్ తన ఇంటికి వెళ్ళి ఇంటిలోని ప్రతి విగ్రహ ఫోటోలను తీసివేశాడు.

తరువాత అతను గిద్యోనీయుల దగ్గర వెళ్ళి ప్రభువు తనను ఎలా స్వస్థపరిచాడో, తను ఏ విధముగా రక్షించబడ్డాడో చెప్పినప్పుడు వారు అమితముగా సంతోషించి స్థానిక పాస్టరుగారితో శరవణన్‌ను కలిసి అతని ఆత్మీయ ఎదుగుదలకు సహకరించమని చెప్పాడు. శరవణన్ ఆ సంఘములోనే బాప్తిస్మము పొంది మంచి విశ్వాసిగా జీవిస్తున్నాడు.

**- సహోదరుడు రాజ్‌కుమార్**

# ఇంగ్లాండులోని హింసలు

క్రీ.శ. 1536లో దక్షిణ మధ్య ఇంగ్లాండులోని బ్రాడ్‌పోర్టు – ఇన్ – విట్‌షైర్‌లో ట్రాక్స్‌నల్ అను గ్రామస్థుడు కలడు. ఆరాధన సమయములో రొట్టె, ద్రాక్షారసము క్రీస్తునినిజశరీరము, రక్తముగా మారుననియు మరియు పోప్‌కు స్త్రీ పురుషుల మనస్సాక్షిమీద సంపూర్ణాధికారము కలదనియు బహిరంగముగ అంగీకరింఛకపోవుట వలన అతనిని సజీవ దహనము చేసిరి.

తూర్పు ఇంగ్లాండులోని నార్‌విచ్‌లో క్రీ.శ. 1538వ సంవత్సరములో నికోలస్ పెకె ట్రాక్స్‌నల్‌వలె కేథలిక్ సంఘ మూఢనమ్మకులను వ్యతిరేకించినందున సజీవ దహనము గావించబడెను. డా.రీడింగ్, డా.హెర్నె మరియు డా.స్ప్రాగ్‌వెల్ అను ముగ్గురు కేథలిక్ మతాధిపతులు ఈ కార్యక్రమమును నిర్వహించిరి. నికోలస్ తారువలె నల్లగ వచ్చువరకు కాల్చబడినప్పుడు, డా.స్ప్రాగ్‌వెల్ పొడవైన కర్రతో అతని కుడిభుజము మీద కొట్టి, 'పెకె, వెనుతిరిగి కేథలిక్ సంఘ ఆరాధనను నమ్ము' అని చెప్పగా, ' ఆ ఆరాధనను, నిన్నుకూడ నేను అసహ్యించు కొనుచున్నాను' అని , పెకె జవాబిచ్చి తన ద్వేషమునకు, బాధకు గుర్తుగా డా.స్ప్రాగ్‌వెల్ మీద రక్తము ఉమ్మెను. ఇప్పుడైన నికోలస్ పెకె తన అభిప్రాయములను మార్చుకుంటే నలుబది దినముల పాపపరిహార పత్రిక లిచ్చెదనని డా.రీడింగ్ ప్రలోభపెట్టెను. రీడింగ్ యొక్క అవివేకతకు నికోలస్ స్పందించక, క్రీస్తు నామము కొరకు బాధననుభవించుటకు ఆయన తనను యోగ్యునిగా లెక్కించినాడని సంతోషించెను.

ఎనిమిదవ హెన్రీ పాలనలో దహనము చేయబడిన మరియొక వ్యక్తి తూర్పు ఇంగ్లాండులోని సఫోక్ గ్రామవాసియైన విలియమ్ లెట్టన్ అను ముసలి క్రైస్తవ సన్యాసి. కేథలిక్ సంఘముయొక్క ఉత్సవములో ఊరేగించుచున్న విగ్రహమునకు వ్యతిరేకముగ మాట్లాడి నాడని విలియమ్‌ను సజీవ దహనము చేసిరి.

ప్రసిద్ధ రాజకీయవేత్తయైన థామస్ క్రామ్‌వెల్‌ను కేథలిక్ మతమునకు మరియు రాజైన ఎనిమిదవ హెన్రీకి ద్రోహి అని జూన్ 10న నిర్భంధించి, విచారణ లేకుండగనే దోషియని నిర్ణయించి క్రీ.శ. 1540, జూలై 28న శిరచ్ఛేదము గావించిరి. శిరచ్ఛేదమును ముందు అతనిని ఘోరముగ హింసించిరి. క్రామ్‌వెల్ ప్రజల నుద్దేశించి క్లుప్తముగ మాట్లాడి, మరణమునకు తన్నుతాను మౌనముగా అప్పగించుకొనెను. థామస్ క్రామ్‌వెల్ మీద మోపబడిన నేరములకు మతముతో సంబంధము లేకపోయినను ఆ గొప్ప వ్యక్తిని హతసాక్షుల జాబితాలో చేర్చుట సబబు.

అదే కాలములో డా.రాబర్ట్ బార్నెస్, థామస్ గార్‌నెట్ మరియు విలియమ్ జెరోమ్‌లపై మతద్రోహి నేరములు మోపి లండన్ బిషప్ యొక్క మతన్యాయస్థానము ఎదుటికి రప్పించిరి. ఆ ముగ్గురిని కాల్చి చంపవలెనని బిషప్ తీర్పు చెప్పగా, వారిని లండన్ టవర్‌లో నిర్భందించిరి. అనతి కాలములోనే క్రీ.శ. 1540 జూలై 30న స్మిత్‌ఫీల్డ్‌కు తీసుకొనివెళ్ళి వారిని ఒకే స్థంభమునకు గొలుసులతో బంధించి, నిప్పు ముట్టించిరి. మంటలు వారి చుట్టు అలుముకొనినప్పుడు, ఆ ముగ్గురు హతసాక్షులు స్థిరధైర్యముతో ప్రోత్సహించుకొనిరి. ఆ ధైర్యము యేసుక్రీస్తు నందలి నిజవిశ్వాసము వలన వారికి కలిగెను.

ఇది జరిగి ఎంతోకాలము కాకముందే థామస్ సోమర్స్ అను వ్యాపారిని, మరి ముగ్గురు వ్యక్తులను మార్టిన్ లూథర్ వ్రాసిన గ్రంథములలో కొన్నింటిని చదివినారని చెరసాలలో బంధించిరి.

ఆలాగు వారు చదివిన గ్రంథములను చీప్‌సైడ్ వ్యాపార కూడలినొద్ద గల మంటల వరకు మోసుకొని పోయి అక్కడ వాటిని అగ్నిలో విసరుటయే వారికి శిక్షగా విధించిరి. ఆ ముగ్గురు వ్యక్తులు ఆలాగుచేసిరి కాని, థామస్ ఆ గ్రంథములను అగ్నిలో పడకుండ విసరుటవలన అవి తగులబడలేదు. కనుక అతడు లండన్ టవర్‌కు తిరిగి పంపబడి, అక్కడ రాళ్ళచే కొట్టబడి చంపబడెను.

అదేసమయములో థామస్ బైనార్డు ప్రభువు ప్రార్ధన ఆంగ్లములో చేసినందుకు లింకన్ బిషప్‌యైన డా.లాంగ్‌లాండ్ భయంఖర మతద్రోహి అని దూషించి, థామస్‌ను కొయ్యకు కట్టి కాల్పించెను. యాకోబు పత్రికను ఆంగ్లములో చదివినందుకు అదే శిక్ష జేమ్స్ మోర్టన్‌కు కూడ విధించెను. పాస్టరైన ఆంటోని పార్‌సన్స్‌ను, ఈస్టువుడ్‌ను, మరియొక వ్యక్తిని డా.లాంగ్‌లాండ్ సాలిస్‌బరి బిషప్ వద్దకు విచారణ నిమిత్తము పంపెను. అయితే సాలిస్‌బరి బిషప్ విచారణ పేరుతో కాలము వృధాచేయుట అనవసరము, ఆ ముగ్గురిని సజీవ దహనము చేయుమని తీర్పు చెప్పెను.

ఆ ముగ్గురిని సజీవ దహనము చేయుటకు గొలుసులతో స్తంభమునకు బంధించినప్పుడు పార్సన్స్ త్రాగుటకు నీళ్ళు అడిగెను. ఇచ్చిన వెంటనే, ఆ నీళ్లను తన మిగిలిన ఇద్దరి సహచరులకు అందించి పార్సన్స్ ఈలాగు చెప్పెను : 'సంతోషించండి, నా సహోదరులారా! మీ హృదయములను దేవుని తట్టు ఎత్తుడి, రుచిలేని ఈ అల్పాహారము ముగించిన తరువాత మన ప్రభువు రక్షకుడైన క్రీస్తు రాజ్యములో మనమిక మంచి భోజనము చేసెదము'. పార్సన్స్ మాటలు ఈస్టువుడ్ విని, అతని కన్నులు చేతులు ఆకాశమువైపు ఎత్తి, తన ఆత్మను త్వరగా చేర్చుకొనుమని పలికెను.

హంతకులు కట్టెలు, గడ్డిని వారిచుట్టు పేర్చగా, పార్సన్స్ కొంత గడ్డిని తీసుకొని తన గుండెల వద్ద పెట్టుకొని చూచుటకు వచ్చిన ప్రజలతో 'ఇది దేవుని కవచము, నేను యుద్ధమునకు సిద్ధపడిన క్రైస్తవ సైనికుడను, క్రీస్తు యోగ్యతలద్వారా తప్ప, ఎవరి దయకొరకు నేను చూచుటలేదు. ఆయన ఒక్కడే నా రక్షకుడు, నా రక్షణకొరకు నేనాయనను విశ్వసించుచున్నాన'ని చెప్పెను. నిప్పులు రగిలి, వారి శరీరములు కాలిపోయెను. కాని వారి ప్రశస్తమైన, శాశ్వతమైన ఆత్మలను ఏదీ నష్టపరచలేకపోయెను. దుర్మార్గము మీద వారి స్థిర విశ్వాసము విజయము పొందెను. వారి బోధలు హతసాక్షులను ప్రేమించువారి హృదయములలో ఎల్లప్పుడు నిలిచిపోయెను.

ఆనాటి రోమన్ కేథలిక్ మతాధిపతుల కఠినత్వము, ద్రోహముల ద్వారా క్రీస్తు యొక్క దైవిక అనుచరులు ఇంగ్లాండులో ఈ విధముగా హింసింపబడిరి. ఇంగ్లాండు శాసనసభలో రాజైన ఎనిమిదవ హెన్రీ దైవదూషణకరమైన చెడ్డ శాసనమును ప్రవేశపెట్టెను. 'విక్లిఫ్ బోధించిన లేఖనములు చదివిన వారెవరైనను వారు తమ భూమిని, పశువులను, వస్తువులను, చివరకు వారి శరీరములను కూడ శాశ్వతముగ కోల్పోవుదురు. వారు దేవునికి ద్రోహులని, రాజుకు శత్రువులని, ఇంగ్లాండునకు సంపూర్ణ దేశద్రోహులని తీర్పుతీర్చబడుదురు.'

క్రీస్తు నిజ విశ్వాసులకు ఇదే మానవుడు ఇచ్చు బహుమతి. అయితే నిత్య జీవపు నీతి కిరీటము వారి ప్రభువు వారికి అనుగ్రహించు బహుమానము.

## 3వ పేజి తరువాయిభాగం

యదార్ధముగా తీసి ఇచ్చే విశ్వాసి. ఎప్పుడు తనచేతిలో ఎంత సొమ్ము ఉన్నప్పటికి దేవుని శక్తి కలిగి మాత్రమే జీవిస్తాడు.

ఈ లోకములో మనం జీవించినంతకాలం ధనము దేవుని దగ్గర నుండి వస్తేనే మనకు శక్తినిస్తుంది. నీది లక్షరూపాయల జీతం అయినా దశమభాగము ఇవ్వకపోతే చిల్లి సంచి మాత్రమే. ఈ సంపాదకీయం వ్రాస్తున్న నేను 1985 బీదవాడిని – 10 రూపాయల వడ్డీకి తెచ్చిన డబ్బుకు వందల్లో వడ్డి చెల్లించేవాడిని. దేవునికిని మనుష్యులకును ఇవ్వవలసినదే. ఇస్తూ ఉండడం ప్రారంభించగానే సమృద్ధి లోనికి వచ్చాను. ఒక్క రూపాయి అప్పులేకుండా ఇతరులకు ఇచ్చే స్థితిలో ఉన్నాను. అబ్రాహాము – ఆయన మనుమడైన యాకోబు దశమభాగము దేవునికి ఇచ్చి రాజుల కంటే గొప్ప వారయ్యారు. ఈ నాడు నా వలె దశమభాగము కృతజ్ఞతా ర్పణలు ఆయన ఆలయములోనికి తెచ్చినందున ఒక్క రూపాయి అప్పులేకుండా ఉన్నాను.

ఒక్క రూపాయి అప్పులేని వానికంటే ధనవంతుడు ఈ లోకములో ఉండడు. దీని చేసి మీరు నన్ను శోధించిన నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు క్రుమ్మరించెదను అని చెప్పిన దేవుడు అబద్ధము ఆడేవాడు కాదు.

# సాక్ష్యము

నాపేరు రాజమణి నేను చిన్నతనంలో మిషనెరీ హాస్టల్లో ఉండి చదువుకోవడం వలన నాకు ప్రార్థించడం, బైబిలు చదవడం, పాటలు పాడటం బాగా వచ్చు. మా హాస్టల్‌లో సండేస్కూల్ ప్రోగ్రామ్స్ బాగా జరుగుతూ ఉండవి. పదవ తరగతి అయిపోయిన తర్వాత మా స్వగ్రామమైన పాలకొల్లు వెళ్ళాను.

మా తల్లిదండ్రులు క్రైస్తవులే కాని దేవునితో సహవాసం చాలా తక్కువ. గనుక నేను కూడా దేవుని మరచిపోయాను. నా వివాహం అయిన తరువాత నా భర్త ప్రభుత్వ ఉద్యోగి గనుక ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో కాపురమున్నాము. నేను కూడా స్కూలు టీచర్‌గా పనిచేసేదానను. ఇరుగుపొరుగు వారు హిందువులు గనుక నేను కూడా వారి పూజలలో పాల్గొనఇం ప్రసాదం తినడం మొదలుపెట్టాను.

తరువాత కొందరితో భరించరాని సమస్యలు ఎదురైనవి. చర్చికి ఎప్పుడైనా వెళ్తుండే వారము. దేవునిపై నమ్మకమున్నా కాని ఆయన శక్తిని ఆశ్రయించలేకపోయాను. మా దగ్గర వాళ్ళతో నాకు భరించలేని సమస్యలు ఎదురైనవి. ఆ పరిస్థితులలో నేను ఆత్మహత్య ప్రయత్నం వరకు వెళ్ళాను. అప్పుడు ఒక స్త్రీ నా బాధ చూచి మీరు క్రైస్తవులు కదా మీరు వెళ్ళి బైబిలు చదవండి మీకు నెమ్మది కలుగుతుంది అని చెప్పింది.

నేను వెంటనే ఇంటికి వెళ్ళి బైబిల్ తీసిన వెంటనే "నిన్ను అవమానించిన వారిని అణగద్రొక్కెదను" అనే వాక్యము వచ్చింది. ఆ వాక్యం ద్వారా దేవుడు నాతో మాట్లాడి నన్ను ఆదరించాడు.

తరువాత మేము ఇల్లు మారాము. మా ఇంటి దగ్గర్లోనే హోలీబెల్స్ సండేస్కూలు ఉంది. అక్కడికి మా ఇద్దరు పిల్లలు వెళ్ళేవారు. వారి ద్వారా ఆ సండేస్కూల్ టీచర్ పరిచయమైనది. ఆమె వద్దకు వెళ్ళి రోజూ వాక్యం చెప్పించుకొని ప్రార్థన చేసుకొనేవారము.

మానసిక ఆందోళన వల్ల కంటిలో మచ్చ వచ్చింది. ఆపరేషన్ చేశారు, అయినా కూడా కన్నువాపు వచ్చింది. డాక్టర్ చూసి కంటి విషయం చాలా జాగ్రత్తగా ఉండాలి ఎక్కువగా ఆలోచించవద్దు అని చెప్పారు. నా భర్త తప్ప నాకు ఎవరూ దిక్కులేరు. కన్నుపోతే ఆయన నన్ను ఆదరిస్తారో, లేదో అని చాలా బాధపడ్డాను.

ఆ రోజు రాత్రి యేసయ్య నా కలలో తల దగ్గర కూర్చుని నా కన్నుపై చెయ్యి వేసి నీ కన్నుకు ఏమీ ప్రమాదం లేదు, తగ్గిపోతుంది అని మూడు సెలైన్ బాటిల్స్ ఇచ్చి, ఇంట్లో ఉంచుకో, నీవు బలహీనంగా ఉన్నావు అన్నారు.

ఆ తరువాత నేను హాస్పిటల్‌కు వెళ్ళినపుడు డాక్టర్ నా కన్ను చూసి ఆశ్చర్యపోయి నీ కన్ను ఆపరేషన్ చేసిన కన్నులాగా లేదు. అది మామూలు ఆరోగ్యవంతమైన కన్నులాగా ఉంది. గ్లాసెస్ కూడా అవసరం లేదు అన్నాడు.

నా దేవుడే నా కన్ను ముట్టి బాగుచేశాడు అని నేను సంతోషించాను. అప్పటి నుండి ఎక్కువ సమయం దేవుని సహవాసంతో గడుపుతున్నాను. హోలీబెల్స్ సండేస్కూలు బ్రాంచి మియాపూర్‌లో ప్రారంభించి చిన్నబిడ్డల పరిచర్య చేస్తున్నాను.

నా ఈ చిన్ని పరిచర్య కొరకు మా కుటుంబము కొరకు ప్రార్థించండి. దేవుడు నా జీవితంలో ఎన్నో అద్భుతములు చేసి సమస్యలన్ని తీర్చి ఆయన మార్గంలో నడిపిస్తున్నందుకు దేవుని ఘన నామమునకు స్తోత్రములు చెల్లిస్తున్నాను.

**మీరు ఒక గొప్ప సాక్ష్యము కలిగి ఉండవచ్చు. మీ సాక్ష్యము ద్వారా కొంతమంది మారవచ్చును లేదా విశ్వాసములో బలపడవచ్చు. అటువంటి గొప్ప సాక్ష్యములు మాకు పంపించండి. మేము వాటిని ప్రచురిస్తాము.**




**యూక్లీ సోసైటి** (The UCLI Society) (ది అన్‌డినామినేషనల్ చర్చ్ ఆఫ్ ద లార్డ్ ఇన్‌కారోరేట్ సొసైటి) ఆధ్వర్యంలో నడుపబడుచున్న **+'ve** హోమ్‌నందు – పోషింపబడుచున్న సుమారు 30మంది పిల్లలు ఎయిడ్స్ వ్యాధితో జన్మించినవారే. ఈ మరణకరమైనవ్యాధి ప్రభువు చిత్తమైతే వారిని విడిచేలోపల లేక వారు ఈ లోకం విడిచేలోపల వీరందరు క్రీస్తును ఎరిగినవారుగా నిబ్బరజీవితం జీవించేలా వారిని ఆదరించే ఉద్ధేశ్యంతో దీనిని నడిపిస్తున్నాము. వీరిలో ఒకరిని దత్తత తీసుకొనండి. వీరికి నెల ఖర్చు 750/-. ఒక కుటుంబము ఒక బిడ్డను స్వీకరించి వారిని పోషించండి. వీరందరి తల్లిదండ్రులు ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారే. ఎవరైతే పోషకులుగా ఉందురో వారికి మాత్రమే పోషింపబడే బిడ్డ ఫోటో , వారి వివరాలు ఇవ్వబడును.

**మరిన్ని వివరాలకు సంప్రదించండి.........**

**రెవ. నతానియేల్ ఆర్.కొడవటికంటి,**
ఫౌండర్ ప్రెసిడెంట్– ది యూక్లీ సొసైటి,
కృపాదానం వీధి, క్లౌపేట, ఒంగోలు.

ఇ మెయిల్ **: UCLISOCIETY@GMAIL.COM** **CELL : 99088 22 365**

మీ సహాయం పంపవలసిన అకౌంట్ **Nathaniel R. Kodavatikanti, SBI A/C # 31711119930, District Collector's Office , Prakasam Bhavan Branch, Ongole**
**IFSC CODE : SBIN0010310** **BRANCH CODE : 10310**

సాక్ష్యము

# సత్యము మనలను నడిపించును

**– శ్రీమతి విద్యావతి ప్రసాద్, విజయవాడ**

నామకార్థమైన క్రైస్తవత్వము, మతము మనలను పరలోకముకు తీసుకొనివెళ్ళదు. పరలోకమునకు యేసయ్య ఒక్కరేదారి. యేసయ్య అంటె వాక్యము, దేవుని వాక్యము ప్రకారము నడిచినప్పుడు తప్పక పరలోకమునకు వెళ్తాము. నాకు తెలిసిన మతసంబంధమైన వాళ్ళు దేవుని గొఱ్ఱెలను తప్పుడు త్రోవలోనికి తీసుకొని వెళ్తున్నారు. సాతాను దేవుని గొఱ్ఱెలను ఎంత మోసం చేస్తుందో, వారి కన్నులకు దేవుని వాక్యము కనబడకుండా వారి కన్నులకు అంధకారము చేసి దేవుని త్రోవలో నుండి ప్రక్కదారిలోనికి (దేవుని త్రోవయే అనునట్లు) తీసుకొని వెళ్తున్నాడు. సాతాను మోసములోనుండి యేసయ్య సత్యములోనికి వద్దాము.

నేను నెల్లూరులో టీచరు ఉద్యోగము చేస్తున్నప్పుడు ఒకరోజు బస్సులో ప్రయాణం చేస్తుండగా మా ఇంటికి దగ్గరలో ఉన్న జ్యోతి అనే టీచరు కూడా నాతో ప్రయాణం చేస్తుంది. ఇద్దరం దేవుని గూర్చి మాట్లాడుకుంటుండగా ఆ టీచరు తన కష్టములు చెప్తు దేవునికి ప్రార్థన చెయ్యడానికి కూడా సమయము ఉండటం లేదు. ఉదయమున లేచిన దగ్గర నుండి పనితోనే సరిపోతుంది. స్కూలుకు సమయమయి పోతుంది. బస్సు వెళ్తుందేమోనని ఆదుర్ధగా ఉంటూ, ప్రార్థన చేయలేకపోతున్నాను. అందుకొరకు మాకు దగ్గరలో కేరళ నుండి వచ్చిన ఒక సువార్తికురాలు ఉన్నారు. ఆమెకు నా కష్టములన్ని చెప్పి మా తరపున దేవుని ప్రార్థించి సమస్యలకు పరిష్కారం దేవుని అడగండి అని ఆమెకు అప్పగిస్తున్నాను. ప్రార్థించిన తరువాత ఆమెకు కానుక ఇస్తాను. నాకు కుదరనప్పుడు ఇతరులచేత ప్రార్థించమని చెప్పి మాకొరకు వారు ప్రార్థించుచున్నారు కదా! అని చెప్పింది. ఆ కేరళ సువార్తికురాలు నాకు బాగా తెలుసు. ఆమె ఒక కుటుంబము కొరకు ప్రార్థించిన తరువాత వాళ్ళ ఇంటికి వెళ్ళి దేవుడు నా కొరకు మిమ్మల్ని ఫ్రిజ్ అడగమన్నారు, టి.వి. అడగమన్నారు అని ఇలా తనకు అవసరమైనవి అడుగుతుండేది. ఒకసారి ప్రార్థన కూడిక మా అమ్మగారి ఇంటిలోనే (స్వస్థత) పెట్టి ఒక్కొక్కరి కొరకు ప్రార్థించుచు ఉండగా సడన్‌గా ప్రక్కనే పడుకొని పెట్టుకొని ఉన్న తన ఒక సంవత్సరం చిన్న కుమార్తెకు జ్వరము ఎక్కువ అయి డీలా పడిపోయింది. అది చూచిన ఈమె వెంటనే ప్రార్థన ఆపివేసి ఎంతో ఆదుర్దాగా ఇక్కడ దగ్గరలో ఎవరైనా డాక్టరు ఉన్నారా? అని అడిగి పరుగు పరుగున బిడ్డనెత్తుకొని వెళ్ళింది. ఎంత ఆశ్చర్యము ఇతరుల స్వస్థతల కొరకు తను ప్రార్థించినప్పుడు వినే యేసయ్య తన సొంత బిడ్డ స్వస్థత చేయలేరా? సాతాను ఎంత మోసం!

మేము విజయవాడకు వచ్చిన క్రొత్తలో ఒక సువార్తికుడు ఎప్పుడు నేను చూడలేదు. మా ఇంటికి వచ్చి ప్రార్థన చేసి నేను ఒక మీటింగు జరిపిస్తున్నాను. అందుకు అయ్యే ఖర్చు నాలుగువేల రూపాయలు. దేవుడు మిమ్మల్ని అడగమని చెప్పి ఇక్కడకు పంపారు అని చెప్పాడు. వెంటనే నేను నీకు చెప్పిన దేవుడు నాకు కూడా చెప్పాలి కదా! డబ్బులు ఇమ్మని. కొర్నేలితో మాట్లాడిన దేవుడు పేతురుకు కూడా చెప్పారు కదా! దేవుడు డబ్బు ఇమ్మని నాకు చెప్పినపుడు తప్పక ఇస్తాను అని చెప్పాను. మళ్ళీ తిరిగి రాలేదు. సువార్తికులలో ఎంత మోసం. ఒకసారి ఒక పాస్టరు మా ఇంటికి ఉదయాన్నే వచ్చాడు. ఆ సమయము చాలా హడావిడిగా ఉంది. వాళ్లను కూర్చోబెట్టి పని చేసుకుంటుండగా, టీచరుగారు మేము త్వరగా వెళ్ళాలి. ఇంటికి బంధువులు వచ్చారు మీరు కానుక ఇస్తే చేపలు కొనుక్కొని వస్తామని చెప్పి వచ్చాము. మేము త్వరగా వెళ్ళాలి. కానుక ఇవ్వండి అని అడిగాడు. ఫిలిప్పు 3:19 వారి కడుపే వారి దేవుడు. సాతాను దేవుని పిల్లలను ఎలా మోసం చేస్తాడు? వాడికి సాధ్యమా?

నాకు ఆత్మీయ కన్నులు తెరువబడిన తరువాత కొన్ని వివాహములకు, గృహప్రవేశములకు వెళ్ళాను. అక్కకడ పెద్ద, పెద్ద సంఘ పాస్టర్లు నడిపిస్తుంటారు. ఒకవైపు లోకపు ఆచారాలు, మొదట లోకంలోని ఆచారాల ప్రకారం

జరిపించి మధ్యలో ప్రార్ధన, దేవుని వాక్యము, దేవుడు అంటారు. వాళ్ళకళ్ళకు ఎందుకు కనబడదు. ప్రకటన 3:16 ప్రకారము వెచ్చగానైనా, చల్లగానైనా ఉండు. నులివెచ్చని స్థితిలో ఉంటె నా నోటి నుండి ఉమ్మివేస్తాను అని దేవుడు అంటున్నారు. ఉమ్మి వేయడం అంటే క్రిందపడిన ఉమ్మిని ఎవ్వరు కూడా తిరిగి నోటిలోనికి తీసుకోరు. అంటే ఉమ్మి వేయబడిన వాళ్లు లూసీఫర్‌తో సమానమే. ఒక్కసారి ఆలోచించండి. సత్యమును గ్రహించండి. సత్యమే మనలను విడుదలచేస్తుంది.

ఇంకా కొంతమంది మీరు దేవుని కొరకు ఏమి చేస్తున్నారు అంటే నాకు అనారోగ్యము, ఇంటిలో కుదరదు నాకు ఉద్యోగము, పిల్లలు సమయము ఉండదు. ఆదివారం ఒక్కరోజు సెలవు వస్తుంది. ఆ ఆదివారం కూడా చర్చికి వెళ్ళివచ్చేటప్పటికి సమయము అయిపోతుంది. ఇంక అలసిపోతాము. కాని డబ్బు సంఘములకు, సువార్తికులకు, ఇంటికి వచ్చి ప్రార్థించిన పాస్టర్లకు ఇస్తుంటాము అని దేవునికి డబ్బులు సహాయము చేస్తున్నామని అంటుంటారు. ఎంత ధైర్యము? దేవునికి డబ్బు కావాలా? లోకములోని సర్వ సంపదలు, వెండి, బంగారము, దేవునివి కావా? మీరు డబ్బు పడేసి దేవుని అడుక్కునే వానిగా చేస్తారా? దేవుడు నీ హృదయము నాకిమ్ము అంటున్నారు. హృదయము అంటే ఆలోచనలు, తలంపులు, లోక ఆశలు, లోక కోరికలు, భయాలు, ఆదుర్ధలు, నిరాశలు, మొదలగువని ఈ భారం అంతా నా మీద వెయ్యి. నా కాడి (వాక్యము) ఎత్తుకొని నడువు సాతాను మోసం గ్రహించి, దానిలోనుండి తప్పించుకొని సత్యములోనికిరా? అని దేవుడంటె హృదయము ఇవ్వము ఎందుకంటే లోకము, లోకములోని వాటితో కట్టుబడ్డారు కాబట్టి. ధనమును ఇచ్చి ఆయనను బిచ్చగాడ్ని చేస్తున్నారు. సత్యమును గ్రహించండి, సత్యమే మనలను విడుదల చేస్తుంది.

నేను మా భర్తగారికి గుండె ఆపరేషన్ అయినప్పుడు దేవుని నడిపింపును గూర్చి సాక్ష్యము చెప్పాను. అప్పుడు ఒక బ్రదరు మీరు భోజనమును గూర్చి, బిరియాని తిన్నాము అని రాశారు. దేవునితో మీ అనుభవము రాయండి, ఇలాకాదు అన్నారు. నేను ఒక సంఘటన గూర్చి చెప్తాను అప్పుడు మీరే గ్రహిస్తారు. మా వారికి ఆపరేషన్ అయిన 6 నెలలకు మా బంధువుకు కూడా ఆపరేషన్ అయింది. గుండెకు ఆపరేషన్ చేయాలి అని డాక్టర్లు చెప్పిన క్షణం నుండి వాళ్ళలో భయం, ఆదుర్ధ, కంగారు, ఏమవుతుందోఅనే ఆందోళన, అనుమానాలు వీటన్నిటితో కూడిన ఏడుపు పేషెంటు, భార్య, వాళ్ళ పాప, బంధువుల కందరికి ఫోన్లుచేసి వాళ్ళ ఏడుపులు, వీళ్ళ ఏడుపులు! ఆపరేషన్ దినమున డబ్బు సమస్యలేదు, రక్తం ఇచ్చేవాళ్ళు ఉన్నారు, అనుభవం గల డాక్టరు వద్ద ఆపరేషన్ చేయించుకుంటున్నారు. అంతా భయమే, అంతా గందరగోళమే, మధ్యలో ఉపవాసము, దేవునికి ప్రార్ధనలు, వీళ్ళు బంధువులు, సంఘములోని వాళ్ళు అందరూ ప్రార్థిస్తున్నారు. ఆపరేషన్ మధ్యలో రక్తం చాలు అని అన్నారు. ఇంకా ఇద్దరు రక్తం ఇవ్వడానికి వచ్చినవాళ్ళు ఉన్నారు. వాళ్లను ఇంక చాలని పంపివేశారు. వాళ్ళను పంపిన తరువాత అరగంటకు రక్తము చాలా పోతుంది, రక్తం ఇచ్చేవారిని రెడీగా ఉంచండి అని చెప్పారు. ఇంక చూస్కోండి మళ్ళీ ఏడుపులు అందరికి ఫోన్లు, బంధువులు, సంఘం అంతా ఉపవాసములు, ప్రార్ధనలు బాగా చేయాలని చెప్పారు. ఇప్పుడు చెప్పండి ఒక ఉపద్రవము, తుఫాను వంటి సమస్య వచ్చినప్పుడు నీ హృదయం ఏంటి? తరువాత ఆపరేషన్ సక్సెస్ అయింది. నాకు ఉపద్రవం వచ్చినపుడు నా భారం యెహోవా పొంది, ఆయన అన్ని చూచుకుంటారు. ఆయన దూతలను పంపుతారు. నా హృదయం ఆయనకు ఇచ్చాను. ఆయన సమాధానం నాకు నా కుటుంబానికి ఇచ్చారు. ఎటువంటి ఆందోళన, భయం లేదు. సంతోషంగా బిరియాని తిన్నాము. ఆపరేషన్ జరుగుతుండగా నేను, బాబు సెల్‌ఫోన్‌లో కంప్యూటర్ గేము ఆడుకుంటున్నాను. నా అవసరతలలో నా తండ్రి నా దేవుడు వచ్చి ఆదుకంటారనే నమ్మకము, గట్టి నమ్మకము విశ్వాసము, నిరీక్షణ నాకు ఉన్నప్పుడు ధైర్యంగా, సంతోషంగా ఉండనా? డాక్టరుగారు అపరేషన్ చేసి వచ్చాక ఆపరేషన్ ప్రశాంతంగా జరిగింది

**తరువాయి భాగం 27వ పేజిలో**

## 17వ పేజి తరువాయి భాగం

పల్లెటూర్లలో కూడా బలవంతంగా బండిని ఊరిజనం ఆపి రకరకాల తినుబండారములు, బ్రాందీసీసా, సిగరెట్ పెట్టెలు, పలావు పొట్లాలు రైలులోకి తెచ్చి ఉచితంగా ఇవ్వసాగారు. బండి ఆగినప్పుడు ప్లాట్‌ఫారం మీదకు దిగితే స్త్రీలు వచ్చి దిగినవారందరి కాళ్ళకు దండం పెట్టి తలా ఒక దుప్పటి ఇచ్చారు. నేను మద్రాసు నుండి వస్తున్న యుద్ధ విమాననములు బాగు చేసేవాడిననుకున్నారు.

ఢిల్లీలో దిగిన తర్వాత ఏ ప్లెటూన్‌కి సంబంధించిన వారు, వారికి సంబంధించిన మిలటరీ వాన్‌లోకి ఎక్కారు. నేను నాకు ఇవ్వబడిన అడ్రసు ప్రకారం మాత్యూగారింటికి వెళ్ళాను. ఆయన నన్ను చూసి ఆశ్చర్యపోయాడు. మీ అందరికీ ఈ మీటింగ్ వాయిదా వెయ్యబడినదని కార్డులు పంపించాను అన్నాడు.

సాయంకాలం అయిదు గంటలు కాగానే సూర్యుడు కనిపించలేదు. త్రాగేనీరు కూడా తాగలేనంత చల్లగా ఉన్నాయి. నాకు ఒంగోలుకు తిరుగు ప్రయాణానికి రైల్లో రిజర్వేషన్ ఉన్నది. మధ్యలో అయిదు రోజుల సమయము ఉన్నది. రాయచెరెల్లీలో నున్న నా స్నేహితుడు సుబ్బారెడ్డి ఎయిర్ ఫోర్సులో పనిచేస్తున్నాడు. కనుక నా రిజర్వేషన్ దాకా అక్కడకు వెళ్ళి ఉండాలను కున్నాను. చీకటి పడితే బయట సిగరెట్టు కూడా వెలుగకూడదు. ఏ ఇంటిలోను లైటు కనిపంచలేదు. లైట్లు నేలమీదికి దించి కిటికీలకు తలుపులకు కాగితాలు అంటించారు. కార్లకు చిన్న రంధ్రము ఉండే నల్లకాగితాలు లైట్లుకు అంటించారు. సైరన్ మోగితే కొంతమంది ఇంట్లో నుండి బయటకు వచ్చి బాంబుల బెడద తగ్గించుకోవటానికి (ట్రెన్చ్) ఇంటిముందు త్రవ్వకొనిన పెద్ద గుంటలలో దూకి దాక్కునేవారు.

ఢిల్లీ పట్టణం మాత్రం రేడార్‌ల రక్షణ ఉన్నందున వెలుగుచుండేది. కాని చుట్టుప్రక్కల పట్టణ పల్లెలు చిమ్మ చీకటిలో ఉండేవి. రైల్లు కూడా చీకటిలోనే ప్రయాణం చేస్తుండేవి.

రాయచెరెల్లిలో సుబ్బారెడ్డి సంతోషంగా తీసుకొని వెళ్ళాడు. అక్కడ ఇంకా ఎక్కువ చలి. అయినా రాత్రుల్లు లైట్లు ముట్టించకపోయినా అలవాటయిపోయింది. రెండు రోజులు అక్కడ ఉండి 'ఆగ్రా'కు వచ్చాను. తాజ్‌మహల్ ఆకుపచ్చ పరదాలతో కప్పివేశారు. రాత్రులు కూడా వెన్నెలలో పాకిస్తాన్ విమాన దళం తాజ్‌మహల్ మీద బాంబులు వేస్తారని భయం. అంత పెద్ద కట్టడమయినా యమునా నది మీదుగా చూసినా కొంత భాగమే కనపడింది.. మరలా వెనక్కి జి.టి. ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషముతో ఒంగోలు చేరాను. నేను ఏదో గొప్ప కారణం వల్ల ఢిల్లీ వెళ్ళి అక్కడి రాజకీయనాయకులతో సంబంధాలు కలిగి ఉండే ఏర్పాట్లు చేసుకొని వచ్చానని ఇక్కడ ఒంగోలులో జనం అనుకుంటు న్నారు.

నాగపూర్ దాటిన తర్వాత ఉత్తర భారతదేశములో ప్రజలు ఈ యుద్ధం వలన గడగడ వణికారు. దక్షిణ భారతదేశంలో ప్రజలకి యుద్ధం అంటే ఏమిటో ఊహించను ఊహించలేదు.

నాకు ఢిల్లీలో పెద్ద పెద్ద రాజకీయ నాయకులతో సత్‌సంబంధాలు కలిగి ఉన్నాయని ఇక్కడ అందరు భావించారు. నిజానికి యుద్ధం రాకపోతే అదే వధంగా జరిగేది. కాని యుద్ధము అంటే ఏమిటో ఈ ప్రయాణం వలన ప్రత్యక్షంగా చూశాను. ఆగ్రాలో పాకిస్తాన్ యుద్ధ విమానం ఇండియా యుద్ధ విమానం ఒకరి మీద ఒకరు ఎలా కాల్పులు సాగిస్తున్నారో, ఆగ్రా ప్రజలందరితో కలసి నేను చూచాను.

తాజ్‌మహల్ ప్రక్కనే వందల రకాలుగా చిన్న చిన్న శిల్పాలు రాతిమీద చెక్కినవి చవకగా ఉన్నాయి. నేను ఆ బొమ్మలు చూస్తుంటే కొట్టువాడు పలకరించేవాడు. మీరు కొంత అడ్వాన్సు ఇస్త ఇక్కడ ఉన్న ఏ షాపు వారైనా మీ ఇండ్లకు పార్శిల్‌లో వి.పి. పోస్టులో వస్తాయి అన్నాడు. అతని ముఖం చూస్తే అతని ముఖం మాత్రమే కాదు అక్కడి వారంతా తెల్లగా బలంగా హిందీ మాట్లాడుతుంటే వారంతా దేవదూతల లాగా జన్మలో యుద్ధం అంటే ఏమిటో తెలియని వాని వలె భావించాను. నాలుగు కొట్లలో పది పది రూపాయలు చెల్లించి 400రూ. సరుకులు ఆర్డరు పెట్టాను. ఒంగోలు వచ్చిన తర్వాత ఓ నెల రోజులు పోస్టాఫీసు చుట్టు తిరిగాను.

## 23వ పేజి తరువాయి భాగం

ఆ స్కూల్‌లో ఎవరూ తెలియదు. ఏమి చెయ్యను?

బయలుదేరుటకు మునుపు రోడ్డులో నిలబడి ప్రార్థన చేశాడు. ఫాదర్, సీయోన్ స్కూల్‌లో శక్తికి అడ్మిషన్ ఇవ్వండి. నాకు అక్కడ ఎవరూ తెలియదు. మీరే నాకు తోడు అని ఒక్క నిమిషం నేత్రము మూసి ప్రార్థించి ఆ స్కూలుకు వెళ్ళాం. అక్కడ ఇద్దరు టీచర్ల దగ్గర అప్లికేషన్ తక్కువగా ఉంటే అడ్మిషన్ ఇవ్వము. తొందరపెట్టక వెళ్ళండి సార్! అనిరి. ప్రిన్సిపాల్‌ను చూడనవునా? అని అడిగాను. ఎవరిని చూసినను ఇదియే చెప్పెదరు. ప్రిన్సిపాల్‌ను చూడాలంటే ఆ క్యూలో వెళ్ళి నిలవండని ఒక పెద్ద క్యూను చూపారు. ప్రభువును వేడుకుంటూ వెళ్ళి ఆ క్యూలో నిలబడ్డాను.

నా వంతు రాగానే ఆ రూములోనికి వెళ్ళి నన్ను నేను పరిచయం చేసుకున్నాను. ప్రిన్సిపాల్‌కు ఎదురుగా కూర్చొనియుండిన ఒక వ్యక్తి నా వైపు తిరిగి – సార్! మీరు ఢిల్లీలో యుండిన తాయప్పన్ గదా? ఢిల్లీ తమిళసంఘంలో డ్రామా, పాటలు పాడుతారే వారేనా? సినీనటుడు ఢిల్లీ గణేష్ గురువు మీరే కదా? అనెను.

నాకు ఆశ్చర్యమేసింది. నన్ను గురించి నేనే చెప్పుటకు బదులుగా ప్రభువు ఇంకొకరిని ఏర్పాటుచేశారు. ప్రైస్ ది లార్డ్!

ఆయన ప్రిన్సిపాల్ వైపు తిరిగి సార్! ఈయన ఎవరో తెలుసా? ఢిల్లీలో మిక్కిలి ప్రాముఖ్యమైన వ్యక్తి సార్. ఎవరికినీ లేదు అని చెప్పక సహాయం చేయు మనిషి. డ్రామా, తమిళసంఘం వీటన్నిటిలో చాలా ఫేమస్. ఢిల్లీ గణేష్‌ను మొట్టమొదటిగా స్టేజ్‌లో ఎక్కించి ఒక నటుడిగా తయారు చేసినది. ఇతనే అని ఢిల్లీ గణేష్ పలుమార్లు టి.వి.లోను పేపరులోను చెప్పియున్నారని నన్ను గూర్చి ఒక పెద్ద లెక్చరేగొట్టాడు.

నాకైతే ఆశ్చర్యమంటే ఆశ్చర్యం. ప్రిన్సిపాల్ నాతో నైస్ టు మీట్ యువ్. ఏ విషయముగా వచ్చారు అని అడిగెను. విషయమంతా చెప్పాను. మార్కు ఎంత అని అడిగారు. 58.9శాతం అని చెప్పాను. కొద్ది నిమిషాలు అతను మాట్లాడనే లేదు. తర్వాత సార్ నేను చాలా నేను ధర్మసంకటమైన స్థితిలో ఉన్నాను. 80శాతంకు తక్కువైన ఎవ్వరికీ నేను అడ్మిషన్ ఇవ్వలేదు అన్నారు. నేను నా కుమారునికి ప్రస్తుతం ఇంత మార్కు వచ్చినదే గొప్ప అని చెప్పి నా పెద్ద కుమారునికి ఏర్పడిన గతిని గూర్చి చెప్పి, నేను 8 నెలలు అమెరికాలో ఉన్న దానిని గూర్చియు, అప్పుడు నా కుటుంబం అనుభవించిన వేదనలను గూర్చియు చెప్పి ప్రస్తుతం జయక్రీస్తులోకి వచ్చియున్నదానిని గూర్చియు చెప్పి, ఇప్పుడు నా కుమారుడు శక్తి యొక్క చదువును ప్రభువు చూచుకొనుననియు, 90శాతం పైగా మార్కులు తీయుటకు నేను గ్యారెంటీ అనియు, యేసుక్రీస్తు నామాన అడ్మిషన్ అడుగుచున్నానని మిక్కిలి దయార్ధతతో వేడుకున్నాను. ఒక నిమిషము నా తట్టు తేరిచూచి అతను ఆల్‌రైట్, ఐవిల్ గివ్ హిమ్ అడ్మిషన్, టేక్ కేర్ ఆఫ్ హిమ్ అని చెప్పి అడ్మిషన్‌కు సీటు ఇచ్చాడు.

బయటకు వస్తే శక్తితో కూడా చదివిన ఇద్దరు 74శాతం, 76శాతం మార్కు పొందినవారు, అడ్మిషన్ దొరకక నిలిచియుండడం చూచి నా కుమారుడు, నాన్నా! మీ యేసు నిజంగానే చాలా పవర్‌ఫుల్ అన్నాడు. నా యొక్క యేసు కాదురా? మనయొక్క యేసు అని చెప్పు అతనిని అంగీకరించెదవా? అని అడిగాను. 'యస్ డాడి' అన్నాడు. మొదట బయాలజి గ్రూప్ దొరికినను మరుసటి వారమే వాడు ఆశపడిన కంప్యూటర్ గ్రూప్ వానికి దొరికెను.

దాని తర్వాత వానిని సిత్తేరి కొండలో బ్లెస్సింగ్ యూత్ మిషన్ నడిపిన 3 రోజుల క్రిస్టియన్ యూత్ కాంప్‌కు పంపారు. అక్కడ వాడు పుటము వేయబడి నేడు ఒక సద్గుణములు గల స్వర్ణముగా, క్రీస్తునందు ఒక ధృడమైన ప్రజల్వించే యవ్వనుడిగా ప్రభువుకోసం జీవిస్తున్నాడు. వాని పాతకాలపు సోమరి జీవితపు అలవాట్లన్నియు వాటికవే మారి చదువులోను అక్కరగల వాడై 91శాతం మార్కులు పొందినదై మాత్రంగాక, తరగతిలో పలుపాఠాలలో వాడే మొదటి ర్యాంక్.

**ప్రైజ్ ద లార్డ్. గ్లోరీ టు జీసస్!**

పెద్ద కథ

# విశ్వాసము ✝ విజయము

చనిపోయిన గిత్త బూడిద రంగుది. మధ్య మధ్య నల్లని గుండ్రని మచ్చలు. ఆ గిత్తను తీసుకెళ్ళిన డేవిడ్‌కి 20 రూపాయలు ఇచ్చి దాని శరీరము మీద వెంట్రుకలు రాలిపోకుండా జాగ్రత్తగా చర్మాన్ని సబ్బుతో బాగుచేసి ఇమ్మన్నాను. వారం రోజుల తర్వాత ఆ చర్మాన్ని తీసుకొనివచ్చాడు.

బెంగుళూరు నుండి మా నాయన స్నేహితుడు వచ్చాడు. ఆయన పేరు లారీ. ఆ సమయములో మేము స్టేషన్ దగ్గరలో ఓ ఇల్లు, ఆ ఇంటి ఎదురుగా ఖాళీస్థలము 150 గదులు కొని అందులోకి నివాసం మార్చాము. మేము కొనిన ఇంటి వీధిలో అదొక్కటే ఇల్లు. ఆ ఇంటిమీద చిన్నగది కట్టించుకోకపోతే ఇరుకుగా ఉన్నది. బెంగుళూరు నుండి వచ్చిన మా నాన్నగారి స్నేహితుడు 'లారీ' వచ్చాడు. ఇప్పుడు గిత్త చనిపోయింది. ఇంకొక గిత్తను కొనాలనే ఆలోచనలేదు. ఒకవేళ కొనాలనుకున్నా ఇలాంటి గిత్త దొరకదు. ఇది యదార్థం. ప్రపంచం అంతా తిరిగినా ఇటువంటి సాధువు దొరకదు. లారీగారు మా దగ్గర ఉన్నప్పుడు బెంగుళూరులో చిన్న కారు చాలా చవకగా దొరుకుతుంది అని చెప్పారు. ఆయన దగ్గర ట్రిఫెర్ట్ ఫోర్డ్ ఉన్నది. మూడు వేల రూపాయలకి వస్తుంది. యం.వై.బి.45 అంటే దానికి ఎంత వయస్సున్నదో కార్ల విషయం అనుభవం ఉన్నవారికి తెలుస్తుంది. కారుకి ఎన్ని చక్రాలుంటాయి అని అడిగితే నాలుగు అని చెప్పే అనుభవం మాది. నిజానికి ఏ కారుకయినా అయిదు చక్రాలు ఉండకపోతే ఏ కారు నడవదు. మా నాయన లారీగారితో బెంగుళూరు వెళ్ళి అక్కడే ఒక డ్రైవర్‌ని కూలికి మాట్లాడుకొని బెంగుళూరు నుండి ఒంగోలు నడిపించుకొని వచ్చారు. 1948 మోడల్‌కారు. అప్పుడు ఒంగోలు మొత్తంలో 11 కార్లు 7 మోటారు సైకిళ్ళు మాత్రమే ఉన్నాయి.

కాలేజి ఒకటిన్నర మైలు దూరములో ఉంటే నడవలేక మా ఎదురింట్లో మా మామవరసయ్యే 70 సంవత్సరముల ఎలీషాగారు ఉన్నారు. ఆయన వయస్సున్న సైకిల్ ఇంట్లో ఉన్నది. దానిని నడిపేవారు ఎవరూ లేరు. ఆయన రెండవ భార్య చిన్నదే. పిల్లలు కూడా పది సంవత్సరముల లోపలవారే. సైకిల్ రంగు మట్టి కలర్. అంటే అది రంగు కాదు. గాని మొత్తం సైకిల్ తుప్పు పట్టి ఆ కలర్‌లోకి వచ్చింది. కొంచెం పరువు మర్యాద గల వాడు అనుకొంటే ఆ సైకిల్‌ని ఎక్కడు కాని నేను దానిని ఓ నెల రోజులు కాలేజికి వేసుకొని పోయాను. దాని రిపేర్లుకు డబ్బులు లేక దాని ఓనర్‌కి ఇచ్చేశాను.

ఇప్పుడు 48 మోడల్ ఫోర్టుకారు కొంచెం పరవాలేదు. ఎందుకంటే పెండ్లిల్లోకి అద్దెకు తెచ్చేకార్లు 1937 మోడల్ - ఓపెన్ టాపు.

నెలకు 60 రూపాయలకు ఓ డ్రైవర్ పెట్టుకున్నాము. మొట్టమొదటిసారి నన్ను కారులో బయటకు తీసుకొనివెళ్ళి అన్నా! నీకు డ్రైవింగ్ నేర్పిస్తాను నాకేమిస్తావు అని ముందరకాళ్ళకు బంధం వేశాడు.

గుడ్డలు కట్టిస్తాను అన్నాను. ఇకేం! నాలుగు రోజుల్లో డ్రైవింగ్ నేర్పించాడు. గుడ్డలు కొట్టుకు తీసుకొని వెళ్ళి అతనికిష్టం వచ్చిన చొక్కా పేంటు కొనిచ్చాను. 1967 డ్రైవింగ్ లైసెన్సు తీసుకున్నాను.

ఒంగోలులో కారు ఉన్న యువ్వనస్తుడిని నేనొక్కడినే. అయితే ఎర్రబాలెం నుండి సూరిబాబు హెరాల్డ్ సింగిల్ డోరు కారులో ఒంగోలులో తిరుగుతుండేవాడు. నాది చాలా పాత కారు. మా పెద్దక్క రత్నకుమారి గవర్నమెంట్ హాస్పిటల్లో స్టాఫ్ నర్సు. ఉదయాన్నే నేను అక్కని హాస్పిటల్‌లో వదిలి వచ్చేవాడ్ని. మా వీధి ముంగిట్లో సుశీల కింగ్ అనే డాక్టరమ్మ ఉన్నది. వారిని కూడ అప్పుడప్పుడు హాస్పిటల్‌లో వదిలి వచ్చేవాడిని.

డాక్టరు సుశీల భర్త పేరు కింగ్. ఆయనతో స్నేహం పెరిగిన తర్వాత ఓ రోజు విజయవాడ నుండి స్నేహితులు వచ్చారు. రెడ్‌క్రాస్ బిల్డింగ్ వద్దకు ఉదయం పది గంటలకు

రమ్మని కబురు చేశారు. విజయవాడ నుండి లయన్సు క్లబ్ మెంబర్సు వచ్చి క్లబ్ ఒంగోలులో ప్రారంభిస్తున్నారని చెప్పాడు. అలా ఒంగోలులో లయన్సు క్లబ్ ప్రారంభము మాతో జరిగింది. దీనంతటికి కారణం నేను ఎక్కడికి వెళ్ళినా కారులోనే.

1961 బి.ఎ. పాసైన తర్వాత హైదరాబాద్‌లో కొన్ని నెలలు ఉద్యోగం చేశాను. మా నాయన బలవంతము మీద ఒంగోలు వచ్చాను. ప్రార్ధన కూటాలన్ని రాత్రులప్పుడే జరుగుతాయి. కనుక పగలంతా ఫోటోగ్రఫీ నేర్చుకోవటానికి ఓ ఫోటోస్టూడియోలోను రాత్రులు సినిమాహాలులో ఆపరేటింగ్ నేర్చుకోవాలనుకున్నాను. కనుక గొడుగుపాళెంలో ఆదెమ్మ (తర్వాత మా అత్త అయింది) గారి ఇంటిప్రక్కన అద్దె ఇంట్లో నివశించే శ్రీ బాలినేని వెంకటేశ్వరరెడ్డిగారిని సమ్మతితో వారి సినిమాహాలులో ఆపరేటింగ్ నేర్చుకోవటం మొదలుపెట్టాను. ఆరునెలల తర్వాత ఆ రెడ్డిగారు జీతం ఇస్తానన్నారు కాని నేను జీతం వద్దని రెండు సంవత్సరాలు ఆపరేటర్‌గా నేర్చుకుంటూ పనిచేశాను.

ఇప్పుడు నేను కారు కలిగిన ధనవంతుడను. వెంకటేశ్వరరెడ్డి గారు నన్ను కలసి - రేపు హైదరాబాద్ నుండి ఇద్దరు మంత్రులు ఒంగోలు వస్తున్నారు. రేపు ఉదయం ఆరు గంటలకు స్టేషన్ వెళ్దాము. నీ కారు తెస్తావా? అన్నాడు. ఒంగోలులో అద్దె కార్లు ఉన్నాయి కాని 38 మోడల్ టాప్‌లెస్ కారు మాత్రమే. వాటిలో మినిస్టర్ వెంబడి తిరగలేము కదా! అన్నాడు.

ఉదయం స్టేషన్‌కి వెళ్ళి మినిస్టర్స్‌ని తీసుకొని వెంకటేశ్వరరెడ్డి గారింటిలో టిఫిన్‌కి తీసుకొని వెళ్ళాను. రెడ్డిగారు నన్ను కూడా లోపలికి తీసుకొనివెళ్ళి మినిస్టరు కూర్చున్న వరుసలో రెడ్డి గారి ప్రక్కన కూర్చోబెట్టుకున్నారు. దీనంతటికి కారణం నేను కారు కలిగి ఉండటం. రెండవది నేను బి.ఎ. చదివి ఉండడం. కారు కొనుక్కున్న ఆరునెలలలో

1969లో చీరాలలోని డాక్టర్ సాలమన్ గారి దగ్గర నుండి జీపుకారు చాసిక్ పెద్దదిగా ఉన్నది. తొమ్మిది వేలలో కొన్నాము. నేను మా నాయన సాయంకాలం చీరాల వెళ్ళి జీపు కొనిన తర్వాత నాయన రైలులో ఒంగోలు వెళ్ళిపోయాడు. నేను ఉదయం 7 గంటలకు బయలుదేరి ఒక్కడినే ఒంగోలు వస్తున్నాను. జీపు నడపటం అదే ప్రారంభం. గుండ్లకమ్మ దాటిన తర్వాత ఓ గుంపు దాదాపు పదిమంది నిలబడి ఉన్నారు. దగ్గరకు వచ్చిన తర్వాత చూస్తే బ్రదర్ భక్తసింగ్ సహవాసములోని సభ్యులు. వారికి లీడరు మాకు లెక్కల మాస్టరుగా ఉండిన స్టాలిన్ మాస్టరుగారు రాత్రి సంపూర్ణ ప్రార్ధన కూటము ముగించి బస్ కోసం ఎదురుచూస్తున్నారు. వారందరిని ఒంగోలు తీసుకొని వచ్చాను. సువార్త సేవకోసం కొన్న జీపు తొలి వాడకం ప్రభువు బిడ్డలను ఎక్కించుకొని రావటం దీవెనకరమే కాని తర్వాత కాలంలో అడవి జంతువుల వేటకై శ్రీశైలం అడవులకు ఎక్కువసార్లు వెళ్ళాను.

గుంటూరు నుండి బాల శౌరయ్యగారు వచ్చారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ అసోసియేషన్ అనే సంస్థను ప్రారంభించారని చెప్పారు. వాళ్ళు చాలా పెద్ద వాళ్ళు. మొత్తం నలుగురు. మా ఇంటిలోకి వచ్చి భోజనం చేసిన తర్వాత సిగిరెట్లు ముట్టించారు. అంత పెద్దవాళ్ళని మేమేమంటాము. అంటే ఈ ఇంట్లో సిగిరెట్లు కాల్చరని కాదు. పదిమందిలో బహిరంగముగా చెయ్యరు. ఒంగోలు డివిజనల్ నన్ను ప్రెసిడెంట్‌గా గుంటూరులోనే నిర్ణయించుకొని వచ్చాము అన్నారు. అందుకు కారణం కృపాదానం గారి దగ్గర పెద్ద మొత్తం చందా తీసుకొన్నాక డిశెంబరు 21వ తారీకున ఢిల్లీలో కాన్ఫరెన్సుకు నేను హాజరుకావాలని చెప్పారు.

ఇంకా రెండు నెలలు సమయము ఉన్నది. డిశెంబరు నెల ప్రారంభంలో పాకిస్తాన్ యుద్ధం మొదలైంది. యుద్ధానికి ఆల్ ఇండియా క్రిస్టియన్ అసోసియేషన్‌కి ఏమి సంబంధం లేదు అన్నారు శౌరయ్య గారు.

ఢిల్లీకి రిజర్వేషన్ దొరకలేదు. జి.టి.ఎక్స్‌ప్రెస్ నిండా మిలటరీ జనం ఉన్నారు. ఓ మిలటరీ పెట్టెలో వారిని అడిగితే ఎక్కమన్నారు. నాకు 30 సంవత్సరాలు నిండినాయి. నా తలవెంట్రుకల కటింగ్ కూడా సిపాయిల హెయిర్ కట్ వలెనే ఉన్నది. బండి నాగపూర్ దాటిన తర్వాత చిన్న చిన్న

**తరువాయి భాగం 14వ పేజిలో**

క్విజ్ **మార్చి నెల ప్రశ్నలు** **105**

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

మత్తయి 22 నుండి 28వ అధ్యాయము వరకు

**1. బలవంతముగా రాజమార్గములో కనపడిన వారినందరిని పెండ్లి విందుకు తీసుకొని వెళ్ళినారు కదా. మరి వారికి పెండ్లి వస్త్రములు ఎక్కడ నుండి వచ్చాయి? పెండ్లి వస్త్రము లేకుండా ఉన్న ఒకనిని వెలుపల చీకటిలోనికి త్రోసివేయబడుట ఏమిటి?**

**2. నిత్య అగ్ని అనగా నరకము ఎవరి కొరకు సిద్ధపరచ బడినది?**

## ఈ నెల పోషకులు :

**జనవరి 24 నుండి ఫిబ్రవరి 23, 2013 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీమతి బిందు నిమ్మగడ్డ సుధీర్ | బెంగుళూరు | 5వేలు |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాద్ | 2000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి, | హైదరాబాద్ | 1000 |
| డా. పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూర్ | 1000 |
| అపోస్తలుడైన ఎబినెజరు | హైదరాబాద్ | 1000 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| శ్రీ డి.జి. రాజేశ్వర్‌రావు | విశాఖ | 500 |
| శ్రీ యం.యస్. కృష్ణమూర్తి | చీరాల | 500 |
| శ్రీమతి పులుకూరి సూర్యకాంతమ్మ | బెంగుళూరు | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 500 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✢ ✢ ✢

| | | |
|---|---|---|
| శ్రీమతి షీలా జాయ్ | బెంగుళూరు | పదివేలు |
| శ్రీ ముక్కు బాలకృష్ణా రెడ్డి | కనిగిరి | అయిదువేలు |
| శ్రీమతి గూడూరి లక్ష్మీ దేవి | గిద్దలూరు | 3300 |
| డా. నతనయేలు ఫ్రెడరిక్ | చీరాల | 2000 |
| రెవ.డా.కె.జోసఫ్ | ఒంగోలు | 1000 |
| శ్రీ కోలా అబ్రాహాము లింకన్ | నరసరావుపేట | 1000 |
| శ్రీమతి రత్నకుమారి హానోకు | ఇబ్రహీంపట్నం | 1000 |
| శ్రీమతి పద్మకుమారి | గుంటూరు | 1000 |
| శ్రీ దాసరి మాధవరావు | విజయవాడ | 1000 |
| బ్రదర్ స్టాలిన్ | కావలి | 1000 |
| శ్రీ జెట్టి వంశీ | పిడుగురాళ్ళ | 1000 |
| శ్రీమతి శాంతా దానియేలు | ఇంకొల్లు | 500 |
| శ్రీమతి నలందా సాల్మన్ రాజు | విజయవాడ | 500 |
| శ్రీమతి నీరద | చెరుకుపల్లి | 500 |
| శ్రీమతి చిన మునియమ్మ ప్రకాశ్ | నరసరావుపేట | 500 |
| పరిమి నిర్మల | పునాదిపాడు | 500 |
| శ్రీ గోపవరపు రామారావు | నరసరావుపేట | 500 |
| శ్రీమతి రూతమ్మ పూర్ణ చంద్రరావు | హైదరాబాదు | 500 |
| శ్రీ కడియం ప్రసాద్‌బాబు | ఒంగోలు | 500 |
| శ్రీమతి నాగేశ్వరి భాస్కర్ | హైదరాబాదు | 500 |
| రెవ.కరుణాకర్ త్యాగరాజు | కావలి | 500 |
| శ్రీ వరప్రసాద్ | సూళ్ళూరుపేట | 500 |
| శ్రీ జనార్ధన్ | బెంగుళూరు | 300 |
| శ్రీ హనుమంతరావు | చీరాల | 300 |
| శ్రీ మాన్యుల్ | విశాఖ | 200 |
| శ్రీ ప్రేమచంద్రరావు | ఒంగోలు | 200 |
| బ్రదర్ మనోహర్‌రావు | కావలి | 200 |
| డా. నిరీక్షణ | ఒంగోలు | 200 |

**ఫిబ్రవరి నెల ప్రశ్నలకు జవాబులు వ్రాసినవారు :**

శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)

శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)

శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)

బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)

శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ డానియేల్ (నరసరావుపేట)

## ఫిబ్రవరి నెల ప్రశ్నలకు జవాబులు :

**1. ప్రజాసంఖ్య వ్రాయబడుటకు యోసేపు, మరియమ్మలు బెత్లెహేము చేరి సుమారు ఎంతకాలము బెత్లెహేములో నివశించారు? ఎక్కడ నివశించారు?**

**జ.** మరియమ్మ గర్భవతి అయినందున ప్రజలు ఆమె మీద వేసిన అపనిందకు స్త్రీలు ప్రజా సంఖ్య వ్రాయబడక పోయినను యోసేపు నజరేతులో ఆమెను ఒంటరిగా వదల నొల్లక ఆమెను తనతో బెత్లెహేమునకు తీసుకొనివెళ్ళాడు. నజరేతుకు – బెత్లేహేముకు 75మైళ్ళ దూరము ఉన్నందున నిండు చూలాలు గా ఆమె ప్రయాణం చెయ్యలేదు. "లూకా 2:6 ప్రకారం – వారక్కడ ఉన్నప్పుడు ఆమె ప్రసవ దినములు నిండెను" అంటే కనీసం 3నెలలు అయినా వారు బెత్లేహేములోని సత్రంలో నివశించారు.

**2. శిశువైన యేసును ప్రతిష్ఠ చేయుటకు యెరూషలేము దేవాలయమునకు తీసుకొని పోయినపుడు యేసు వయస్సెంత?**

**జ.** లూకా 2:21 ప్రకారం – బెత్లేహేములోని సత్రములో ఎనిమిదవ దినమున సున్నతి చేశారు. లేవీయకాండము 12వ అధ్యాయము ప్రకారం మరియ 33 దినముల వరకు పరిశుద్ధ స్థలములో ప్రవేశించకూడదు. కనుక శిష్యుడైన యేసు 40వ రోజు తర్వాతనే యెరూషలేము దేవాలయములో ప్రవేశించారు.

**3. దేవాలయములో యేసును ఎత్తుకొనిన హన్నా వయస్సెంత?**

**జ.** అన్న అను ప్రవక్తినికి కన్యత్వము 15 సం॥లు, భర్తతో కాపురం 7 సం॥లు మొత్తం 22 సం॥లు. 84 సం॥లు విధవరాలు. 22 మరియు 84 – మొత్తం 104 సంవత్సరాల వయస్సు.

## జనవరి నెల ప్రశ్నలకు జవాబులు :

**( మత్తయి 15 నుండి 21వ అధ్యాయము వరకు )**

**1. యేసుని ప్రేమించిన పేతురు – మరణము నీకు దూరమగు గాక అనగా ప్రభువు 16:23లో ఎందుకు అంత కఠినముగా గద్దించినారు?**

**జ.** 4 వచనములకు ముందు అనగా 16,17,18లలో పేతురును గొప్పగా పొగిడిన ప్రభువు ఒక్కసారిగా దానికి పూర్తిగా విరుద్ధంగా "సాతానా!" అని పేతురును గద్దించుటకు కారణం – లోకమునకు రక్షణ తీసుకొనివచ్చు ఆయన శిలువ మరణమును పేతురు నిరాకరించుట.

**2. 17:24లో చెప్పబడిన అరషెకెలు ఎవరికి చెల్లించవలెను?**

**జ.** అరషెకెలు ఇశ్రాయేలీయులు దేవుని సమాజములో చేరుటకు "సభ్యత్వరుసుము" వంటిది (నిర్గమ 20:13). షెకెలు అనునది యూదుల మత ఆచారములకు ఉపయోగించే నాణెము. కాని, ప్రభువు కాలములో యూదా రాజ్యములో చలామణిలో ఉన్న నాణెము – "దేనారము". అందుచేతనే దేవాలయములో రూకలు మార్చువారు ఉండేవారు (యోహాను 2:15).

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# ప్రైజ్ ది లార్డ్ - ప్రార్ధనలో పెట్టండి - నా కోసం ప్రార్ధించండి

పైన చెప్పబడిన మూడు మాటలు నేను నిద్రలేచినప్పటి నుండి మరలా నిద్రపోయేంత వరకు వింటుంటాను. ఈ మాటలను ఉపయోగించేవారు సర్వ సాధారణముగా చర్చిలకు, ప్రతి ఆదివారం హాజరయ్యేవారు, ప్రభువు సేవకులమని చెప్పుకునేవారు ఎక్కువగా ఉపయోగిస్తారు.

1952 బ్రదర్ భక్తసింగ్ గారు ఒంగోలు బాప్టిస్టు చర్చిలో అయిదు రోజులు ప్రార్ధన కూటములు పెట్టి ముగించిన నాటనుండి ప్రైజ్ ది లార్డు అనేమాట ఎక్కువగా ప్రాచుర్యములోనికి వచ్చింది.

ది లార్డు అనే మాటలో - మహోన్నతుడైన మన దేవుని స్మరిస్తున్నాము. అయితే ప్రైజ్ ది లార్డ్ అని ఇతరులు పలకరించేవారు తమ పలుకు ద్వారా తన హృదయములో దేవుని ఎన్నిసార్లు హృదయపూర్వకముగా స్మరిస్తున్నాను.

ఇది ఓ గొప్ప విలువైన మాట అని - మన దేవుని స్మరించే మాట అనిన భావము లేకుండానే గుడ్ మార్నింగ్ గుడ్ ఈవినింగ్ అనినంత తేలికగా అనవచ్చునా?

నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్ధముగా ఉచ్చరించకూడదు. యెహోవా తన నామమును వ్యర్ధముగా ఉచ్చరింపువానిని నిర్దోషిగా ఎంచడు.

కాబట్టి ప్రైజ్ ది లార్డ్ అని ఇతరులతో అనినప్పుడు తప్పకుండా యెహోవా దేవునిని మన హృదయంలో తలచుకొంటున్నాము. అలా ఆయన సన్నిధిని తలంచుకోకుండా మాట వరసకో - అలవాటుగానో లార్డు అని అనటం క్షేమమా?

నేనెక్కడ వాక్యం చెప్పి ముగించినా ప్రార్ధన అవసరల కోసం వరుసగా ప్రజలు నిలబడుతుంటారు. వారి కొరకు ప్రార్ధించటం నా భాగ్యం.

ఎందుకంటే 1955 లో అప్పటికి నేను మూడు సంవత్సరాలుగా కుడికాలుతో నడువకుండా దానికి బదులు కర్ర సాయంతో నడుస్తున్నాను. అయితే 1955లో రాయవేలూరు హాస్పిటల్‌కి వెళ్ళాలని ఒంగోలులో బయలుదేరి చెన్నైలో మా అక్కగారింట్లో దిగి చెన్నై జనరల్ హాస్పిటల్‌లో పరీక్ష చేయించుకొని యెహోషామా బ్రదర్ భక్తసింగ్ ఫెలోషిప్‌లోని ప్రార్ధనా కూటమునకు హాజరై ప్రార్ధన ముగిసిన తరువాత అక్కడ తెల్లని దుస్తులు ధరించిన బ్రదర్‌తో ప్రార్ధన చేయించుకొని నా వ్యాధిని రాసి, ప్రార్ధన కొరకై వారికి ఇచ్చి గుంటూరు హాస్పిటల్‌లో చేరాను. హాస్పిటల్‌లో వారు మందులు ఏమీ ఇవ్వలేదు. కాని కాలుకు విశ్రాంతి కోసం 80 రోజులు బెడ్ మీదనే - ఓ రాత్రి నేను యెహోషామాలో కర్ర లేకుండా నడుస్తూ కానుక పెట్టె వద్దకు నడచి వెళ్ళినట్లుగా కలగన్నాను. ఆ మరునాటి నుండి నడిచాను.

అయితే ఈ మూడు నెలలలో నేనెన్నడు గుంటూరు హాస్పిటల్‌లో ఉండి ప్రార్ధన చేసుకోలేదు. బైబిలు చదువుకోలేదు. అయినా నాకు స్వస్థత వచ్చింది. నిన్ను బట్టి కాదు నా బిడ్డలు మద్రాసులో నీ కొరకు ప్రార్ధించారు. కనుక నిన్ను స్వస్థపరిచాను అని ప్రభువు నాకు చెప్పినట్లుగా రాత్రి నేను కనిన కల భావన.

కాని ప్రార్ధించమని నన్ను అడిగే ప్రజల వలన ప్రార్ధించటానికి నా మనసు నలిగిపోయింది. కావలిలో ఓ సహోదరి నా పుస్తకాలు బాగా చదువుతూ నన్ను అభిమానిస్తుంది. నాకు సంతానం లేదు. బ్రదర్ పది సంవత్సరాలు అయింది. ప్రార్ధించండి అని అడిగారు.

అప్పటినుండి నేను ఉదయం సాయంకాలం ఆమె కొరకు ప్రార్ధిస్తున్నాను పట్టుదలతో. వారం క్రితం ఆ ఊరికి వెళ్ళి ఆ సహోదరి అయిదు నెలల గర్భవతిగా చూశాను. అంటే ఈ గర్భం ఆమెకు దేవుడిచ్చినప్పటికి ఆమెకు గర్భం రావాలని నేను ప్రార్ధన చేస్తూనే ఉన్నాననన్నమాట.

ఆమె గర్భం కొరకు ప్రార్థించమన్నప్పుడు తను గర్భం ధరించినప్పుడు ఆమె కొరకు ప్రార్థించేవారికి ఆ సంగతి చెప్పవద్దా? దేవుని సేవకులు అంటే అంత తేలిక!

రెవెన్యూ డిపార్టుమెంటులో పెద్ద హోదా కలిగిన వ్యక్తి – మంచివాడే హన్నాకృప చందా బాగా చెల్లిస్తారు. కొంతకాలం చీరాల దగ్గర ఆయనను చూడ వెళ్తే నేను రిటైర్డ్ అయ్యాను. నా పెన్షన్‌కి చాలా ఇబ్బందులు, అడ్డంకులు ఎదురయ్యాయి. బ్రదర్! కొంచెం ప్రార్థన చెయ్యరా అని బహు దీనంగా అడిగారు. నాలుగు నెలలు ఉదయం సాయంకాలం ఆయన కొరకు ప్రార్థించాను.

మొత్తం ఆరు నెలల తర్వాత ఆయనను చూడవెళ్ళాను. ఆయన నన్ను చూడగానే – యాకోబు తండ్రి వద్ద దీవెనలన్ని తీసుకొని వెళ్ళిన తర్వాత ఏశావు వచ్చి నేనే నీ జ్యేష్టుడనని చెప్పినపుడు ఇస్సాకు ఏ విధంగా పలికాడో అలాగ ఈయన బాధపడ్డాడు. అయ్యో సార్! మిమ్ములను మరచిపోయానండి. రెండు నెలల క్రితం నా పెన్షన్ మొత్తం వచ్చింది. సువార్తికులకు ఇచ్చాను. చెన్నై వరకు వెళ్ళి కొందరు రేడియో ప్రసంగికులకు ఇచ్చాను. మిగిలిన డబ్బంతా ఫిక్స్‌డ్‌లో వేశాను. నా దగ్గర ఏదీ లేదే మీ కియ్యటానికి అని బాధపడిపోయాడు.

మీరు నాకు డబ్బు ఇవ్వకపోతే పోయారు. నన్ను పోషించేవాడు ప్రభువే. అయితే ఈ రోజు వరకు నీ పెన్షన్ చిక్కులు పోయి నీకు పూర్తిగా డబ్బులు రావాలని ప్రభువును ప్రార్థిస్తూనే ఉన్నాను. మంచిది అని చెప్పి వచ్చేశాను. ఒంగోలుకు 70 మైళ్ళ దూరంలో ఓ టీచర్‌గారు ఉన్నారు. ఆమె చిన్న కుమారునికి పెండ్లి కొరకు నన్ను ప్రార్థించమన్నారు. నేను ఒక సంబంధం కూడా తీసుకొని వెళ్ళాను. అది జరుగలేదు. అబ్బాయి పెండ్లి కొరకు ప్రార్థిస్తూనే ఉన్నాను. పెండ్లి కుమారుని కొరకు పెండ్లి కుమార్తె కొరకు వెదకటం కంటే ప్రార్థన చెయ్యటం చాలా మేలు చేస్తుంది అని చెప్పి ఆ యవ్వనస్తుని కొరకు ప్రార్థిస్తున్నాను.

ఆరు నెలల తర్వాత వారింటికి వెలితే అప్పటికి మూడునెలల క్రితం ఆ అబ్బాయి పెండ్లి అయిపోయిందని పెండ్లి కుమార్తె నాకు టీ తెచ్చి ఇచ్చింది. నేనింత కాలం నువ్వు ఈ ఇంటికి నాకు పెండ్లి కార్డు ఇవ్వాలని కూడా అనిపించలేదు. నేను బయలుదేరివచ్చాను.

కంటికి కనబడిన ప్రతి ఒక్కరికి ప్రార్థనలో పెట్టండి అనే ఊతపదం ఉన్నవారికి ఎవరు వారి కొరకు ప్రార్థించినా ప్రార్థించక పోయినా ఒకటే. సువార్తికుడు అంటే అంత చిన్నచూపు. మా ఆఫీసుకు తరచుగా వచ్చే ఓ డాక్టరమ్మ ఈ పదిహేను సంవత్సరాల నుండి నాకు ఒక మంచి ఇల్లు అద్దెకు దొరికేటట్లు ప్రార్థించండి అంటూనే ఉంటుంది. మరి ఈ పదిహేను సంవత్సరాలుగా ఏ ఇంట్లో ఉంటున్నట్టు ?

దేవుని ప్రార్థించమంటే అంత చీప్ అయిపోతే.. దేవుడంటే వారి హృదయంలో ఎటువంటి అభిప్రాయం?

నన్ను ఎవరన్నా మా కొరకు ప్రార్థించమంటే సరే ననటం గొప్ప కాదు. కాని తర్వాత వారి కొరకు ప్రార్థించకుంటే అబద్ధికుడను అవుతాను కదా?

మరి ముఖ్యముగా నేను వారి అనారోగ్యము చూసిన తర్వాత వారి జీవిత విధానము దుర్భరముగా ఉన్నదని గ్రహించిన తర్వాత వారి కొరకు ప్రార్థించవలెనని.

ప్రభావతి కొలకలూరి, యేసుదాసు గారు వారు వచ్చి నా కొరకు ప్రార్థించండి అంటే – అమ్మా! నేను ప్రతిరోజు ఉదయం ఏడున్నర గంటలకు , సాయంకాలం ఏడున్నర గంతలకు ప్రార్థనగదిలోనికి వెళ్తాను. ఆ సమయంలో మీరు నాకు ఫోన్ చేసి నాతో ప్రార్థనలో కలవండి. మీరు ప్రార్థనలో కలవకపోయినా మీరెన్నిసార్లు నాకు ఫోన్ చేస్తే నేను అంత చేస్తాను అంటాను.

కాబట్టి ఎవరినయినా ప్రైజ్ ది లార్డ్ అని పలకరించినా, ప్రార్థించండి, ప్రార్థనలో పెట్టండి అని అడిగినా మన ప్రభువు మనలను గమనిస్తున్నాడని గుర్తుంచుకోవాలి.

# 13 నా ఏడ్పును - ఆనంద నవ్య జీవితమును

రచన - యస్. తాయప్పన్

**ప్రభువు పలికిన ప్రవచనం :**

**"నాదాసులు... ప్రవచించెదరు" అపో.కా.2:17**

ప్రభువు దగ్గర నేను వేడుకొన్నంతయు ఇదే. దేవా మమ్ములను ఇండియాకు పంపుటకు మునుపే కార్తిక్ లేపి నడచుటకు సహాయం చేయుము. వానిని నేను వీల్‌చేర్‌లో నేను తీసుకెళ్ళలేను. అది నీకు మహిమను, గొప్పను చేకూర్చును కదా అని వేడుకున్నాను. నేను వేడుకున్నదానికి బదులు (ప్రత్యుత్తరం) ప్రభువు ఒక విజిటింగ్ ఇండియన్ పాస్టర్ డాక్టర్ విల్సన్ ప్రవచనం ద్వారా ఇచ్చెను. కార్తిక్‌ను చూడడానికి వచ్చిన ఆ పాస్టర్ ప్రార్థించి బయలుదేరుటకు మునుపు ఆయన ఇలా చెప్పాడు. బ్రదర్. పరిశుద్ధాత్మ మీయొద్ద ఒక విషయమును ప్రేరేపించుచున్నాడు. వైద్యులకు అసాధ్యమైనదానిని ప్రభువు నిశ్చయముగా తన కృపచేత కార్తిక్‌ను స్వస్థపరచును. విశ్వసించండి కాని అది ఇక్కడ జరిగించబడదు. ఇండియాలోనే జరుగును. కార్తిక్ ఇక్కడ స్వస్థపడితే అది ఇక్కడ కొద్దిమందికి మాత్రమే తెలియ వచ్చును. కాని ఇండియాలో జరిగితే దానివల్ల వేలాది వేల ప్రజలు రక్షణ పొందుదురు. ప్రభువు నామం ఇందుద్వారా మహిమపడును. అదియే అతని చిత్తం అనిరి. అతను పలికిన ప్రవచనం వినగానే నేను ఒక్క నిమిషం ఆగిపోయాను. ప్రభువు నామం మహిమ పడవలయుననియే, కార్తిక్‌ను అతడుండిన స్థితిలోనే ఇండియాకు తీసుకు రావడానికి ప్రయాసబడ్డాను.

**నూతన జీవితం పొంది మాతృభూమి తిరుగుట :**

**కాబట్టి మీరికమీదట పరజనులను పరదేశులునైయుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని ఇంటివారునై యున్నారు. ఎఫెసీ 2:19**

అమెరికాలో నేను సరిగా 8నెలలు ఉండిన పిదప 2001, మే నెల27వ తేది నేనును, కార్తిక్‌ను వానిని ప్లేన్‌లో గమనించుకొనుటకు ఏంజల్స్ నగరమునకు వచ్చి డిన మిసెస్. స్టీవ్ ఫోర్డ్‌ల్యాండ్ నుండి ఇండియాకు ప్లేన్ ఎక్కితిమి. యేసుక్రీస్తు యొక్క పరిశుద్ధమైన రక్తము ద్వారా నేడు తోబుట్టని సహోదరిలుగా మార్చబడిన అమెరికాలో జీవించుచున్న నా ఇండియా స్నేహితులు నాకును కార్తిక్‌ను చాలా నూతన బట్లను కొనిపెట్టి చాలా బహుమతులను కొనిపెట్టి ఎయిర్‌పోర్టు వరకు వచ్చి కన్నీరు రాల్చుచు సెలవు పుచ్చుకొని పంపారు. నేటివరకు వారు మాకొరకు ఎడతెగక ప్రార్థించి, ఈ-మెయిల్ మూలముగా వారమునకు ఒక్కసారైనా కార్తిక్ యొక్క ఆరోగ్యం గూర్చి విచారిస్తూ వస్తున్నారు.

అమెరికా నుండి చాలా కొద్ది సెలవులలో ఇండియా వచ్చే కొద్దిమంది కార్తిక్‌ను చూడడానికి కేరళనుండియు, బెంగుళూరు నుండియు వచ్చి చూసి వెళ్ళుచున్నారు.

ఇక్కడ మాతో చాలా సంవత్సరాలుగా ద్వంధమై యుండిన పలువురు కార్తిక్ మా పెద్దకుమారుడని లాలన పాడినవారు, చనిపోయి బ్రతికివచ్చిన కార్తిక్‌ను ఇంతవరకు కూడా వచ్చి ఒక చూపు చూడలేదు. వారి ప్రేమ అంతే. మేము క్రైస్తవులుగా మారినందువల్ల వారికి మేము అంతటానివారిగా మారిపోయాం. కాని నేడు ప్రపంచం మొత్తం నుండి నా కొరకు, కార్తిక్ కొరకు, ఎలాంటి సహాయము చేయుటకును, అనుదినం ప్రార్థించను వేలాది వేల సహోదర, సహోదరిలను ఇచ్చి, నా కుటుంబమునే విస్తరింపజేసినందుకు నేను ఎంత అదృష్టం చేసియుండ వలెను? మామీద ప్రభువైన యేసుక్రీస్తు ఉంచిన దయను, వాత్సల్యత, అతని ఎల్లలేని ఆశీర్వాదమును ఎంచి మా అంతరాత్మ నుండి ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము.

**అసాధ్యమైనదానిని వ్యర్థపరచిన ప్రభువు :**

**"నీతియును నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును" యెషయా 41:10**

పోర్ట్‌లాన్డ్ నుండి సాన్‌ఫ్రాన్సిస్కో తాయ్‌లాండ్, మలేషియా మార్గాన చెన్నై వచ్చి చేరుటకు 36 గంటలు

పట్టును. అలాంటి దూర విమాన పయనమును కార్తిక్ ఎట్లాగ తట్టుకోగలుగుతాడని చింతించాను. మధ్యలో ఏదైనా కార్తిక్‌కు సంకటస్థితి ఏర్పడితే? 2,3 గంటలకు పైగా అతడు వీల్‌చెయిర్‌లో కూర్చున్నది లేదు. ప్లెయిన్‌లో కూర్చున్న వెంటనే మా ప్రయాణమును కార్తిక్‌ను ఆశీర్వదించమని ప్రభువును వేడుకున్నాను. నా ప్రార్థనకు ప్రత్యుత్తరమిచ్చి ఎలాంటి శ్రమయు లేకుండా కార్తిక్‌ను ఆ దీర్ఘప్రయాణము తట్టుకోగలిగే శక్తినిచ్చెను.

ప్లేన్‌లో బయలుదేరగానే గడిచిన దినములో జరిగిన సంఘటనలు జ్ఞాపకం చేసుకోగానే, నా కళ్ళనుండి కన్నీటి తారలు బయలుదేరి నా మనస్సు అనే తెరిమీద దృశ్యాలుగా పరుగెత్తాయి. నిజం చెప్పాలంటే కార్తిక్ అమెరికాకు వచ్చి 25 దినాలు మాత్రమే పనిచేసియున్నాడు. ఒక నెలకూడా కాలేదు. కాని వాని వైద్యపు ఖర్చులు మూడున్నర కోట్లు దాటిపోయెను. ఇన్సూరెన్స్ ఉండినందువల్ల నేను బ్రతికాను. లేనియెడల నావల్ల ఏమి చేసియుందునో ఆలోచించి చూడలేని పరిస్థితి. పైగా ఇండియాకు రావడానికి ఏడున్నర లక్ష రూపాయలు నేను చేకూర్చియుండలేను. 2001 జూన్‌నెల 1వతేది తర్వాత నేనునూ కార్తిక్‌ను అక్కడ ఉండలేక ఇండియాకు రాలేక వీధిపాలై యుంటాము. కాని ప్రభువును విశ్వసించిన వెంటనే అసాధ్యమైనదానిని సాధ్యపరచెను. ప్రైస్ ద లార్డ్!

### ప్రభువు నా కుటుంబంలో ప్రతి యొక్కరిని ముట్టి ఆశీర్వదించును :

**"ఇశ్రాయేలు ఇంటివారితోను యూదా ఇంటివారితోను నేను క్రొత్తనిబంధన చేయుదును". హెబ్రీ 8:8**

ఇంకో విషయం నా మనస్సులో చాలా భారమును ఏర్పరచుచుండెను. నేనునూ కార్తిక్‌ను సాహసించి బాప్తిస్మము పొందుకున్నారు. కాని మేము బాప్తిస్మము పొందుకున్నది గూర్చియు మారుమనస్సు పొంది మతము మారినది గూర్చియు నా కుటుంబస్తులు, బంధుమిత్రులు మమ్ములను ఎలా ఎదుర్కొందురోయని దిగులుపడ్డాను. నా తండ్రి స్థానములో ఉన్న నా అన్నయ్య యైతే బొత్తిగా క్రైస్తవ మతమును ద్వేషించేవాడు. నా సతీమణియైతే మేల్‌మరువత్తూర్ ఆదిపరాశక్తి మీద మిగుల భక్తిగలది. గాయత్రి, శక్తి ఇద్దరు అలాంటి వారే. నా కుటుంబ మిత్రులందరు ఓం శక్తి సంఘమునకు చెందినవారు. మునుపటి వలే వారు ఇక నాతో కలిసియుందురా?

నా సతీమణి అనుదినం ఉదయం, సాయంత్రం ఇంట్లో కామాక్షిదీపం వెలిగించి 108 మాంత్రాలు చెప్పును. మంగ్ళ, శుక్ర మరియు విశేష దినాలలో అన్ని దైవపటములను తుడిచి, బొట్టుపెట్టి, పూలతో అలంకరించి, దీపం పెట్టి మ్రొక్కేడిది. అప్పుడు నేనేమి చేయుదును? దీనివల్ల కుటుంబంలో సమస్యలు వచ్చునో? ప్రభువా నీవే తోడు అన్ని యెరిగిన దేవుడవు. నీవు సంపూర్ణంగా నన్ను నీ యొద్ద అప్పగించుచున్నాను. నా కుటుంబంలోని ప్రతి యొక్కరిని ముట్టి ఆశీర్వదించుము. మీ ప్రేమను వారు అర్థము చేసుకొనునట్లు వారికి కృపను చూపుమయ్యా! అని హృదయ అంతరంగం నుండి ప్రార్థించాను. ప్రభువు అద్భుతం చేసి నా కుటుంబంలోని ప్రతి యొక్కరిని ముట్టి ఆశీర్వదించెను.

### డాడి! మీ యేసయ్య నిజంగానే పవర్‌ఫుల్ - శక్తికి ఆశీర్వాదం :

**"ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే" కీర్తనలు 77:14**

మొదటిగా నా చిన్న కుమారుడు - శక్తి రక్షింపబడ్డాడు. శక్తి సిబియస్‌సి పాఠక్రమంలో కెవిలో పదవతరగతి ముగించి పదకొండు మరియు పన్నెండు తరగతులకు స్టేట్ సిలబస్‌కు మారాలని ఆశపడ్డాడు. దగ్గరే మంచి ప్రఖ్యాతిగాంచిన సీయోను స్కూల్‌లో చేరాలని అన్నాడు. నేను అమెరికా నుండి తిరిగివచ్చి ఒక్కవారమే అగుచున్నది. అప్లికేషన్ తీసుకురావడానికి నా కుమారుడు శక్తిని పిలుచుకొని నా టూవీలర్‌లో ఎక్కినప్పుడే శక్తి చెబుతున్నాడు. నాన్నా! ఆ స్కూల్‌లో 80శాతం క్రింద మార్కు తీసియుండిన యెడల అప్లికేషన్ ఇవ్వరట అన్నాడు. నా కుమారుడైతే 58.9శాతం మాత్రమే తీసియున్నాడు. నాకు

**తరువాయి భాగం 15వ పేజిలో**

# వాక్యంలోని వనితలు

– శ్రీమతి దానం మెర్సీ ఇశ్రాయేలు

## మార్త :

బేతనియ అనే గ్రామంలో మార్త అను ఒక స్త్రీ ఉంది. ఆమెకు మరియ అనే ఒక సహోదరి లాజరు అనే ఒక తమ్ముడు కూడా ఉన్నారు. వీరు ముగ్గురూ ఒకే ఇంటిలో ఉంటారు. ముగ్గురిలో మార్త పెద్దది. అందుకే ఇంటి పనులన్ని చూసుకోవడం, వంట పనులన్నీ చేసుకోవడం ఆమెకు అలవాటయి పోయింది. చాలా చురుకైంది. ఎవరైనా ఇంటికి అతిధులొస్తే మరిన్ని మధురమైన వంటకాలు చేయడంలో ఆమెకామే సాటి. మరియ ఆమె కంటె చిన్నది గనుక, మార్త పనులన్ని చేసేస్తుంది గనుక ఆమెకు పనులలో అంత నేర్పరి తనం లేదు. లాజరు వారి ముద్దుల తమ్ముడు. అక్కలు చెప్పిన పని చేయడమే అతనికి తెలిసింది.

"బేతనియ" యెరూషలేము దగ్గరగా యెరికోకు పోయే మార్గంలో ఉంది. యేసుప్రభువు ఆ మార్గాన తరచుగా వెళ్తుండేవాడు. ఆయన బోధలు వీరు ముగ్గురూ తరచుగా వినడానికి అవకాశం దొరికింది. ఆయన ప్రేమగల వాక్కులు వీరిని చాలా ఆకర్షించాయి. అందుకే ముగ్గురూ ప్రభువును బాగా ప్రేమించారు. ప్రభువు బేతనియకు ఎప్పుడు వచ్చినా వీరి ఇంటికి తప్పక వచ్చి వెళ్ళే అలవాటు. ఎనిదుకంటే మార్త తప్పక ఆయనను తమ ఇంటికి భోజనానికి ఆహ్వానించేది. ఇక ఆయన ఇంటికి వచ్చినపుడు ఎన్నెన్ని వంటకాలో విసుగు లేకుండ ఆయనకు చేసి పెట్టేది. ఒక్కొక్కసారి మరీ విస్తార పని పెట్టుకొని సతమతమయ్యేది.

ఒకసారి ఇలాగే ప్రభువును భోజనానికి పిలిచింది. ఆ వేళ ఆయన మీద ఉండే ఆరాధన భావంతో ఏమేమో చేసి పెట్టాలనే ఆరాటంతో విస్తారమైన పని పెట్టుకొని చాలా పనుల వలన కంగారు పడిపోతూఉంది. అటు చూస్తే తన చెల్లి మరియ ఆయన దగ్గర కూర్చొని ఆయన మాటలు వింటూ ఉంది. మార్తకు కాస్త కోపం ఎక్కువేనేమో మరియ అలా నెమ్మదిగా కూర్చొని ఉండడం చూస్తే కోపం ఇంకా ఎక్కువైంది. అప్పుడు మరియతో ఆమె ఏమీ అనలేదు కాని సరాసరి ప్రభువు దగ్గరికొచ్చి "ప్రభువా! నేను ఒంటరిగా పనిచేస్తూ ఉంటే మరియ నన్ను వదిలిపెట్టి ఉండడం నీకు బాధగా లేదా? కాస్త నాకు సహాయం చేయమని చెప్పు (లూకా 10:40) అని ప్రభువుకే చెప్పింది. వెంటనే ప్రభువు ఆమెకు ఏం చెప్పాడంటే "మార్తా, మార్తా నీవు చాలా పనులు పెట్టుకొని ఆలోచిస్తూ తొందరపడిపోతున్నావు. కాని అవసరమైంది ఒక్కటే, అదే ఉత్తమమైన మార్గం మరియ ఏర్పరచుకుంది. అది ఆమె దగ్గర నుండి తీయడానికి వీల్లేదు" అని చెప్పాడు. మార్తకు కొంచెం తొందరపాటేగాని ప్రభువు మాటల యందు విశ్వాసమూ, నమ్మకమూ ఎక్కువే. అందుకే అవసరమైన ఉత్తమ మార్గం. ఆయన పాద సన్నిధే అని బాగా అర్థం చేసుకొని మరికేమీ మాట్లాడకుండానే ఊరుకుంది. మార్త, విస్తారమైన పని పెట్టుకున్నది ప్రభువు కొరకే. అనేకమైన పనులను గూర్చి తొందరపడడం ప్రభువు కొరకే. మన పనుల భారం అంతా ప్రభువు సన్నిధిలో పెడ్తే అది ఎంత ఉత్తమమైన మార్గమో ప్రభువు చక్కగా చెప్పాకే అర్థం చేసుకోగలిగిందేమో!

**నీ పనుల భారము యెహోవా మీద నుంచుము.**
**అప్పుడు నీ ఉద్దేశ్యములు సఫలమగును (సామె 15:3)**

ఒకసారి వాళ్ళతమ్ముడు లాజరు బాగా జబ్బు పడ్డాడు. ఎన్ని ప్రయత్నాలకీ అది తగ్గుముఖం పట్టలేదు. అక్కచెల్లెళ్ళిద్దరూ బాగా కంగారు పడ్డారు. వెంటనే ప్రభువుకు కబురు చేశారు. ఇదిగో నీవు ప్రేమించిన లాజరు జబ్బు పడ్డాడని. కాని ప్రభువు వెంటనే రాలేదు. పైగా 'ఈ వ్యాధి మరణం కొరకు రాలేదు గాని దేవుని కుమారుడు మహిమ పరచబడ్డానికే వచ్చిందంటూ" మరో రెండు రోజులు అక్కడే ఉండిపోయాడు. ఆ తరువాత బేతనియ గ్రామానికి ఆయన వచ్చేటప్పటికి లాజరు చనిపోయి సమాధి చేయబడి నాలుగు రోజులయిపోయింది. ప్రభువు గ్రామంలో ప్రవేశింపగానే ప్రభువు కొరకు ఆత్రుతతో కనిపెడుతున్న మార్తకు ఎలా తెలిసిందో గాని పరుగెత్తుకొని తానే ఆయన దగ్గరకు వెళ్ళింది. "ప్రభువా, నీ విక్కడ ఉంటే నా తమ్ముడు చనిపోక పోయేవాడు. ఇప్పుడైనా నీవు దేవుడ్ని ఏమడిగినా ఇస్తాడని నాకు తెలుసు అంది. అప్పుడు యేసుప్రభువు నీ సహోదరుడు మళ్ళీలేస్తాడు అని చెప్పాడు. అంత్య దినమున పునరుత్థాన దినమున లేస్తాడని తెలుసు అని చెప్పింది మార్త. మార్తకు

ప్రభువు యెడల విశ్వాసం ఉంది. కాని ఒక అద్భుత కార్యం అప్పుడే అక్కడే జరుగుతుందని గ్రహించలేక పోయింది. అందుకే యేసు చెప్పాడు.

**"పునరుత్థానమును జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికి చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా" అని ఆమెను అడిగాడు (యోహాను 11:25,26)**

కొన్ని వేల సంవత్సరాల క్రితం పునరుత్థానమును జీవమును నేనే అనే ఈ గొప్ప మాట మొదటిగా యేసు చెప్పింది మార్తతోనే. ఈ గొప్ప మాటతోనే క్రైస్తవ లోకమంతా ఎంతో ఆదరింపబడుతూ ఉంది. ఈ గొప్ప సత్యం క్రైస్తవ్యానికే ప్రత్యేకం. గొప్ప బలం. ఆయన యందు విశ్వాసముంచువాడు ఎన్నటికీ చనిపోడు అనే మాట క్రీస్తును నమ్మిన వారికి ఎంతో దైర్యాన్ని బలాన్ని ఇస్తుంది. ఈ గొప్ప సత్యం మార్త ద్వారానే బయల్పడింది. ''ఈమాట నమ్ముచున్నావా?'' అని మార్తను ప్రభువు అడుగగానే "అవును, ప్రభువు నీవు ఈ లోకానికి రావలసిన దేవుని కుమారుడైన క్రీస్తువు" అని నమ్ముతున్నావని చెప్పింది (యెహాను 11:27). యేసుప్రభువు మరియ దగ్గరకు వచ్చి వారి దుఃఖాన్ని చూసి వారితో పాటు కన్నీళ్ళు రాల్చాడు. తరువాత వారిని ఓదార్చి ఆత్మలో మూలుగుచు అతనిని ఎక్కడ ఉంచారని అడిగి సమాధి దగ్గరకు వచ్చాడు. సమాధి మీద ఉన్న రాయి తీసివేయుడని చెప్పగానే మార్త ఆయనతో ప్రభువా! చనిపోయి నాలుగు దినములయింది కదా, ఇప్పటికి వాసన కొడుతుంది అని చెప్పింది. ఇంత చక్కగా క్రీస్తును నమ్మిన ఆమెకు మృతతుల్యమైన సమాధి దగ్గర కొంత విశ్వాసం సడలింది. యేసుప్రభువు మరోసారి మార్తను హెచ్చరించవలసి వచ్చింది. "నీవు నమ్మిన యెడల దేవుని మహిమ చూతువని నేను నీతో చెప్పలేదా?" (యోహాను 11:40) అని ఆమెతో అన్నాడు. సమాధి మీద నుండి ఆ రాయిని తీసివేసిన తరువాత ప్రభువు కన్నులు పైకెత్తి దేవుని కృతజ్ఞతతో స్తుతులు చెల్లించి 'లాజరూ, బయటకు రమ్మని బిగ్గరగా కేక వేయగానే చనిపోయిన లాజరు బ్రతికి లేచి బయటకు వచ్చాడు. మార్త, మరియ చనిపోయిన తమ్ముని బ్రతికించిన ప్రభువు యెడల మరింత యెక్కువగా కృతజ్ఞతతో ఆయనను స్తుతించారు. మరియ ఎల్లప్పుడు ఆయన పాదాల దగ్గర కూర్చొని ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలు తెలుసుకుంటూ ఉంది. మార్త ఎప్పుడూ పనుల తొందరలలో ఉన్నా ప్రభువు ఆమెను అలాగే వదిలివేయకుండా సమయం వచ్చినపుడు ఆమెకు ప్రత్యేకంగా బోధిస్తూ ఉండడం ఆమె యెడల కూడా ప్రభువు యెంత శ్రద్ధ కలిగి ఉన్నాడోబాగా అర్ధం అవుతూ ఉంది. అందుకే ఇప్పుడు మార్త మరియ కూడా ఆయన యెడల మరింత కృతజ్ఞత గలవారై తను కృతజ్ఞతను ప్రదర్శించడానికి సమయం కోసం చూస్తూనే ఉన్నారు.

పస్కా పండుగకు ఆరు దినాలు ముందుగా యేసు మళ్ళీ బేతనియ గ్రామానికి వచ్చారు. అక్కడివారు ఆయనకొక విందు ఏర్పాటు చేశారు. తన ఇంట్లోనే కాక యెక్కడ విందు జరిగినా చాలా ఆసక్తిగా అక్కడ చేరి పనులు చక్కబెట్టడం మార్తకు చాలా ఇష్టం. పైగా ప్రభువు అక్కడకు వస్తున్నాడు. అది ఆయన కొరకు ఏర్పాటు చేసిన విందు. అందుకే మరింత ఆసక్తితో కృతజ్ఞతతో అక్కడికి చేరి ఆయనకు ఉపచారము చేయసాగింది. మరియ చాలా విలువైన అచ్చజటామాంసి అత్తరు బుడ్డి తీసుకొని వచ్చి పగులగొట్టి ఆయన తల మీద పోసింది. యూదా ఇస్కరియోతు మొదలగు వారు అంత విలువైన దానిని పేదల కొరకు ఇవ్వలేదని సణిగినా మరియ తన శక్తి కొలది చేసిన ఈ మంచి కార్యాన్ని ప్రభువు ఎంతో మెచ్చుకున్నాడు. ప్రభువుకి కృతజ్ఞత చూపించడం చాలా ప్రాముఖ్యమైనది గనుక అంత విలువైనది అయినా మార్త ఇప్పుడు ఆమెను ఏమీ అనలేదు. ఆమె కూడా ఆ మంచి కార్యం చేయడానికి అంగీకరించి ఆయనకు ఉపచారం చేసింది.

మార్త ఎప్పుడూ పనుల తొందరలలోనే ఉన్నా ప్రభువు కొరకే కష్టపడి ఆయనకు మంచి విందులు చేయాలనే ఆరాటంతోనే ఆయన కొరకే కష్టపడింది. ప్రభు పాదసన్నిధిలో ఆధ్యాత్మిక సత్యాలు నేర్చుకోవడమే మరీ ప్రాముఖ్యమనీ, ఉత్తమమైన మార్గమనీ మార్తకు చెప్పిన మాటలలో బోధపడ్తుంది. ఆయనే పునరుత్థానము, జీవమై ఆయన యందు విశ్వాసం ఉంచినవాడు చనిపోరని, చనిపోయినా బ్రతుకునని కూడా మార్తకు చెప్పిన మాటల ద్వారానే నేర్చుకోగలుగుతున్నాము. ఆయన నిత్యజీవము గలవాడు. **నిత్యజీవము పొందుటకు ఆయన యందు విశ్వాసంతో ఉండునట్లు ప్రయత్నించుదముగాక!**

# Disciples of Jesus - 3. James

James and his brother John were the sons of Zebedee. They lived in Capernaum, a city on the lake of Galilee, not far from Bethsaida. These two brothers obliged the summons of Jesus to become. His disciples, leaving their father, followed the Lord. Jesus called them Bonerges, the sons of thunder, on account of their vigorous minds and fiery disposition. Once Jesus and his disciples entered a village of the Samaritans (Luke 9:52-54). They refused to give hospitality to Jesus. When James and John saw this, they wanted to bring down fire upon that village. Such was their zeal for the Lord and wanted to react and do as Elizah did. But Jesus averted them saying that the son of man has come not to destroy men's lives but to save them. James and John along with Peter formed the inner circle of disciples who were present with Jesus in some of the special moments in the life of Jesus - on the mount of transfiguration, while raising gairus daughter and in the garden of Gethsemane on the night when Jesus was betrayed.

The closeness of these brothers to jesus was seen when they ask Jesus to grant them to sit, one on His right and the other on the left in His glory. Their bold and blessed assurance to be with God in glory is really very commendable. May be they are a little ambitions and selfish. But Jesus tells them that "it is not for Him to give, but is for those whom it is prepared" (Mark 10:35-40) The other disciples were displeased with James and John but Jesus tells them how one who desires to be great must be a slave and a servant. Here is a lesson for every christian who aspire for greatnss, power and authority.

James was with the other disciples at the sea of Tibaria, when the ressirected Lord showedHimself to them a third time and gave them broad and fish to eat. He also witnessed the ascention of Jesus. He was also with the disciples in the upper room and waited for the Holy spirit to come upon them, as promissed by God.

In obedience to the last command of Jesus, "Go into all the world and preach the gospel to every creature" James witnessed and preached the Gospel of truth until his death. James martyrdom is reported in Acts 12:2. James is considered to be the first of the apostle who died as a martyr. He was killed by Herod Agrippa I, the grandson of Herod the great. History tells us that when Herod Agrippa was made governor of gudea by the Roman emperor, he began persecuting christians and singled out James as an object of his vengance. When the apostle was led out to die, a man who brought false accusation against him, walked with him to the place of execution . Insted of looking pale and frightened , James face was bright and joyous. The false witness became convinced that the saviour whom James believed must be the true god. Thus he got converted to Christianity History says that James and witness were beheaded on the same day with the same sword in the year of our Lord 44. How amazing ! James at the time of death too , he was attracting people to follow Jesus , may we also be our life and witness , attract people to Jesus .

May God help Us!

## 13వ పేజి తరువాయిభాగం

అన్నారు. ఇది దేవుడిచ్చిన సమాధానం కాదా? సత్యమును గ్రహించండి, సత్యమే మనలను విడుదల చేస్తుంది.

నిజమైన కాపరి తన గొఱ్ఱెలను కాపాడుతుంటాడు. బాప్తిస్మమిచ్చు యోహాను తండ్రి దేవుడు తనకప్పగించిన పనిని, తనయెడల తండ్రికి ఉన్న ఉద్దేశ్యమును నెరవేర్చుటకు తన నాలుక రుచిని ఆపుకున్నాడు. తన శరీరముపై ఉన్న సౌకర్యములను ఆపుకున్నాడు. ఇతురులతో సత్ సంబంధాలు ఆపుకొని తన పని నెరవేర్చాడు. మీరంటారు అందుకే ఆయన తల నరికేశారు. అంటారు. అయితే ఒక్క నిమిషం ఆలోచించి సత్యమును గ్రహించండి.

దేవుడు యోహానును అత్యున్నతమైన స్థానం ఇచ్చారు. భూమియందు స్త్రీలు కనినవారిలో యోహాను అంత గొప్పవాడు ఎవ్వరు లేరు. తరువాత కూడా రారు. మనము ఎంత గొప్పగా దేవునికి పనిచేసినా యోహాను తరువాత ఆయనను మించి ఎవ్వరు లేరు. దేవుని యొద్ద నుండి బహుమతి పొందాలని కాపరులు పనిచేయాలి. బెత్లేహేములోని గొఱ్ఱెలకాపరులను దేవుని దూతలు వచ్చి శుభవర్తము చెప్పారంటే వాళ్ళు గొఱ్ఱెలను, దేవుని కొరకు అర్పణగా ఇవ్వడానికి పగలు, రాత్రి కంటికి రెప్పలా కాపాడుకున్నారు. అర్పణగా ఇచ్చె గొఱ్ఱెను భుజములపై మోసుకొని తెచ్చి కాపరులకు అప్పగించినపుడు బలి ఇవ్వడానికి ముందు 14 దినములు కాపురుల మేపుతారు. చిన్న మచ్చ అయినా, దెబ్బ అయినా, జబ్బు అయినా ఉండకూడదు. బాగా ఆరోగ్యంగా, బలిష్టంగా ఉన్న గొఱ్ఱెలను బలిగా ఇచ్చేవారు. ఇలా గొఱ్ఱెలను తయారుచేయటానికి కాపరులు రాత్రి పగలు కాపాడేవారు. మరి ఇప్పుడు కాపరులు తమకు అప్పగించిన గొఱ్ఱెలను ఎలా నడిపిస్తున్నారు. లోకం వైపు వెళ్తున్న వారిని గద్దించి దేవుని మార్గములోనికి నడిపిస్తున్నారా? సత్యము మనలను విడుదల చేస్తుంది.

ప్రార్థన అంటే నాకు, నా దేవునికి సంభాషణ కాదా? నేను కూర్చున్నా, నిల్చున్నా, పనిచేస్తున్నా, ప్రతి పనిలో వంటగది, పడకగది, స్నానాలగదిలో, నా పనిలో ఉండగా కూడా నేను నా హృదయమంతటితో దేవునితో మాట్లాడవచ్చు. ఇలా మాట్లాడినప్పుడు దేవుడు కూడా మనతో సంభాషిస్తుంటాడు. పనిలో నేర్పరితనం గూర్చి చెప్తారు. సమస్యలకు అప్పుడే సమాధానమిస్తారు. ఇలా నిత్యము మనతో మాట్లాడడానికి ఇష్టపడే దేవుడు మనతో ఉండగా, ఇతరులకు మన సమస్యలు చెప్పి మా కొరకు మీరు ప్రార్థించండి, నాకు సమయము లేదు అంటే ఎంత ఘోరమైన పరిస్థితో చూడండి. దేవుడు లేకుండా ఈ లోకంలో ఏమి ఉన్నా అవి సాతాను ఇచ్చినది కాదా? దేవునితో మాట్లాడే అనుభవములోనికి వద్దాము. సాతాను కుట్రలను జయించి, సత్యములోనికి వద్దాము.

సత్యము మనలను స్వతంత్రులుగా చేయును. ఆమేన్........!

---


### సేవ అవకాశము

యూక్లి సొసైటి తరపున క్రింది జిల్లాలలో పనిచేయుటకు సేవ ఆసక్తి గలవారు కావలెను.

**1.** అనంతపురం **2.** కర్నూలు **3.** కడప **4.** చిత్తూరు **5.** నెల్లూరు **6.** ప్రకాశం
**7.** గుంటూరు **8.** కృష్ణా **9.** విశాఖపట్నం **10.** విజయనగరం **11.** శ్రీకాకుళం

**విద్యార్హతలు :** ఇంటర్ / డిగ్రీ **అర్హత :** మారుమనస్సు
అనుభవం కలిగి సేవ కొరకు ఆసక్తి ఉండాలి.
**ఆఖరు తేది :** మార్చి 20 **ఫోన్ నెం :** 99088 22 365

**ది ప్రెసిడెంట్,**
యూక్లి సొసైటి,
కృపాదానం వీధి, క్లొపేట,
6వ లైను, ఒంగోలు, ఎ.పి.

"నేనే!" అనే స్వరము ప్రభువు వద్దనుండి వచ్చింది. వెంటనే సైనికులందరు వెనక్కు తగ్గి నేలమీద పడిపోయారు.

ఇప్పుడు తను ఎంత తెలివిగలవాడో యూదాకు అర్థమైంది. శిష్యులందరి వైపు గర్వంగా చూశాడు. యేసు – మెస్సయ్య! మెస్సయ్యగా తన ప్రణాళిక నెరవేర్చబడింది. ఇక యేసును ఎవరు ఏమి చెయ్యలేరు. కొంచెంసేపటికి సైనికులు, బంట్రోతులు, జనాలు యేసును ఊరేగిస్తూ పట్టణంలోకి తీసుకొనివెళ్తారు. అలా చెయ్యకపోతే వారికే నష్టం. ఎలాగైతేనేమి యేసు మెస్సయ్య అనడానికి ఈ సైనికులే సాక్ష్యము. యేసు మాటకే వారు వెనక్కి పడిపోతే ఇక యేసు చెయ్యి పైకెత్తితే..? ఆనాడు సముద్రము మీద తుఫాను గాలి నిమ్మళించింది. ఇప్పుడు ఈ సైనికులు పైకి కూడా లేవలేరు అనుకొంటుండగానే పడిపోయిన సైనికులు లేచి నిలుచున్నారు. బంట్రోతులను వెంబడించి వచ్చిన వారికి గుండెలు అవిసిపోయినవి. రోమా సైనికులే పడిపోతే ఇక తమలాంటి వారు ఏ మూలకి? అనుకున్నారు. యేసు నిశ్చలంగా నిలుచున్నారు. శిష్యులు ఆందోళనగా ఉన్నారు. యూదా ముఖం వెలిగిపోతూ ఉంది. తన మాటకే వారు క్రింద పడిపోయినంత సంబరపడిపోయాడు. సైనికులందరు లేచి నిలుచున్నారు.

మరలా యేసు "మీరు ఎవరిని వెదుకుచున్నారు?" అన్నాడు. "నజరేయుడైన యేసును" అన్నారు. కాని ఇంతకు ముందు అన్నట్లుగా ధైర్యముగా కాక నిమ్మళంగా భయంతో అన్నారు.

ఇప్పుడు ఆయన "నేనే" అంటే అంతా చచ్చిపోతారేమో!? అనుకున్నాడు సహస్రాధిపతి.

ఇప్పుడు యేసు నిబ్బరంగా "నేనే ఆయనని చెప్పితిని గనుక నన్ను వెదుకుచున్న యెడల వీరిని పోనియ్యుడి" అని తన శిష్యులవైపు చూచాడు. సహస్రాధిపతి శిష్యులవైపు చూచాడు.

నీవు నాకు అనుగ్రహించిన వారిలో ఒకనినైనను నేను పోగొట్టుకొనలేనని ఆయన చెప్పిన మాట నెరవేరింది.

పేతురు సహస్రాధిపతి వైపు చూచాడు. ప్రధానయాజకుని పనివాడు. మరలా యూదా దగ్గరగా వచ్చాడు. యూదా కయపతో మాట్లాడినవన్ని ఆయనకు తెలుసు. యూదాతో ఏదో మాట్లడడానికి దగ్గరగా వచ్చాడు.

పేతురు ఒకడుగు ముందుకు వచ్చి "కత్తితో నరకనా?" అని తను కట్టుకొన్న ఒరలో నుండి కత్తి బయటకు లాగి యూదాకి ప్రభువు మధ్యగా వస్తున్న మల్కు మీదకు కత్తితో దూకాడు. మల్కు వెంటనే ప్రక్కకు దూకాడు. కాని పేతురు కత్తి మొన అతని మెడమీద పడకుండా అతని చెవి మీద పడింది. చెవి తెగిపోయి సన్నగా చర్మానికి వ్రేలాడుతున్నది. యేసు వెంటనే ముందుకు వచ్చి మల్కు చేతిని పట్టుకొని తన వైపుగా లాగి వ్రేలాడుతున్న చెవిని పైకెత్తి ఎక్కడ పెట్టాలో అక్కడ పెట్టి వత్తాడు. చెవి అతుక్కుపోయింది. తెగినప్పుడు బాధతో పెద్దగా అరిచిన మల్కు ఇప్పుడు చెవి తడివి చూసుకున్నాడు. "నొప్పికూడా లేదు" అన్నాడు కొంచెం కటువుగా.

తర్వాత యేసు – సైన్యాధిపతి వైపు చూస్తూ "కత్తి పట్టుకొను వారందరు కత్తి చేతనే నశింతురు" అని పేతురు వైపు తిరిగి "ఈ సమయమున నేను నా తండ్రిని వేడుకొనలేననియు, వేడుకొనినయెడల ఆయన ఆరువేల దేవదూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొను చున్నావా? నేను అలాచేస్తే ఈ విధంగా జరగాలని లేఖనాల్లో వ్రాసినవి ఎలా నెరవేరుతాయి?" అని "తండ్రి ఇచ్చిన పాత్ర నేను త్రాగకుండా ఉంటానా?" అన్నాడు.

ఎదురుగా ఉన్న గుంపును చూస్తూ "దోపిడి దొంగను పట్టుకోవ డానికి వచ్చినట్లు కత్తులతో కర్రలతో వచ్చారేమిటి? మందిరావరణములో కూర్చుని ప్రతిరోజు బోధించాను. కాని అప్పుడు మీరు నన్ను బంధించలేదు. ప్రవక్తలు వ్రాసినవి నెరవేరాలని ఇవన్ని జరిగాయి. ఇది మీ ఘడియ. సైతాను శక్తులు రాజ్యం చేస్తున్న ఘడియ" అన్నాడు.

ఒక్కసారిగా శిష్యులలో కలత ప్రారంభమైంది.

అంతకుముందే సిద్ధపడి పరుగెత్తినట్లుగా ఒక్కసారి శిష్యులందరు వేగంగా యేసును వదిలి వెనుక వైపుగా తలా ఒక దిక్కున పరుగెత్తారు. మార్కు భయంతో తాను కూర్చున్న చోటునుండి లెగవలేదు. ఒళ్ళంతా చెమటతో తడిచి పోయింది. శిష్యులందరు పారిపోవడం చూశాడు. ఇప్పుడు తను ఒక్కడే ఎలా? తను లేచి నిల్చుంటే జనం చూస్తారు. అలాగే కూర్చున్నాడు.

యూదా అలానే నిలబడ్డాడు. తన కాళ్ళక్రింద భూమి వణికి పోతున్నట్లు, కదలిపోతున్నట్లు అనిపించింది. సైనికులు వెనక్కు తగ్గి పడిపోయినపుడు తను ఎంత సంతోషించాడో అంతగా వణికిపోతున్నాడు. పేతురు కత్తి దూసినప్పుడు యేసుకూడా మిగిలిన శిష్యులను అలాగే చెయ్యమంటే తను కూడా శిష్యులతో కలిసి యేసు శక్తిని పొంది సైనికులతో పోరాడేవాడు. కాని ప్రభువు "కత్తి ఒరలో పెట్టు, కత్తి పట్టుకున్నవాడు కత్తితోనే నశిస్తాడు" అన్నమాట అనడం లేఖనాల నెరవేర్పు. వెంటనే శిష్యులు పారిపోవడం, యేసు ముందుకు నడిచి తన రెండు చేతులు సైనికులకు ఇవ్వడం, వారు ఒక్కసారిగా యేసుమీద పడి ఆయన రెండు చేతులు వెనుకవైపున కట్టడం చూసి వెనక్కు తిరిగి యెరూషలేము వైపు ఒంటరిగా నడిచిపోయాడు.

యేసును బంధించి, ఆయనను ముందుకు తీసుకొని పోగానే మార్కు లేచి వెనుకప్రక్కగా పరుగెత్త బోయాడు. యేసు వెనుక ఉన్న ఇద్దరు సైనికులలో ఒకడు ఉలిక్కిపడి చేయి చాచాడు. మార్కు చుట్టుకొనిన వస్త్రము అతని చేతిలో ఉంది. మార్కు గట్టిగా వస్త్రాన్ని లాగాడు. కొంచెం ముక్క మాత్రం తన చేతిలో ఉంది మిగిలిన వస్త్రమంతా సైనికుని వద్దే ఉందని కొంతదూరం పరుగెత్తిన తర్వాత కాని తనకు తెలియలేదు. జనం గుంపుగా ఒలీవల తోట నుండి బయటకు నడుస్తున్నారు. మార్కు ఓ చెట్టుప్రక్కన నిలబడి చూస్తున్నాడు. చాలాసేపటివరకు అలానే నిలుచుండి, సైనికుల గుంపు కెద్రోను వాగులో నుండి పైకి నడుస్తున్నపుడు ఆ చిన్న వస్త్రాన్ని మొలచుట్టు కట్టుకొని తన ఇంటివైపుగా నడిచాడు.

✦ ✦ ✦

పేతురు ఒలీవలకొండ పైవరకు పరుగెత్తాడు. మిగిలిన శిష్యులు ఎటువెళ్ళారో తెలియదు. అలసిపోయినట్లు రొప్పుతూ నిలుచున్నాడు. అసలు తను ఎందుకు పరుగెత్తాడు? శిష్యులందరిని కూడా ప్రభువు తోటి బంధించి తీసుకువెళ్తారు అని అందరు నమ్మారు. ఆయనతో వెళ్ళి ఆయనతో చనిపోవాలని అనుకున్నారు. కాని ఇంతలో ఏమైంది? ఎందుకు అందరూ ఒక్కసారిగా పరుగెత్తారు? యోహాను కూడా పరుగెత్తాడు. చుట్టూ పరిశీలనగా చూశాడు – ఎవరైనా కనిపిస్తారేమోనని! అసలు తను ఎందుకు అలా ప్రభువును విడిచి పరుగెత్తాడో తనకే అర్థం కావడంలేదు.

"లేఖనము నెరవేరునట్లు ఇవన్నియు జరుగు తున్నాయి" అని ప్రభువు నోట నుండి ఆ మాట రాగానే యేసుప్రభువు చెప్పినట్లు జరిగింది అని ఆలోచిస్తూ కెద్రోను వాగు వైపు చూచాడు. జనమంతా యేసును పట్టుకొని తీసుకొనివెళ్తున్నారు. పరుగెత్తుతూ ఆ జనసమూహము వైపుగా వచ్చాడు. 'యోహాను! అవును యోహానే!' ఒక్కడే మౌనంగా గుంపుకు వెనుకగా నడుస్తున్నాడు. ఇక ఏ శిష్యుడు కానరాలేదు. యోహాను దగ్గరగా మార్కు వచ్చి మాట్లాడి మరలా గుంపుకు దూరంగా వెళ్ళిపోయాడు. అప్పుడు గుర్తుకువచ్చింది – యోహానుకు, కయపగారి ఇంటి వారికి చాలా దగ్గర సంబంధాలు ఉన్నాయి. శిష్యుడుగా చేరకముందు యోహాను గలిలయనుండి వచ్చి ప్రధానయాజకునికి, వారి కుటుంబానికి చేపలు అమ్ముతుండేవాడు. యోహాను అంటే అన్నాగారికి కూడా అభిమానమే! ఇప్పుడు యోహానుతో ఉంటే తనను ఎవరు ఏమి అనరు అని గబగబ నడిచి యెరూషలేము ప్రవేశద్వారము దగ్గర కలుసుకున్నాడు. యోహాను పేతురును చూసి మౌనంగా నడుస్తున్నాడు. అయినా పేతురు యోహానును వదిలి కొంచెం ఆగాడు. యోహాను గుంపుతో కలిసి వెళ్ళాడు. ఇప్పుడు ఏమి చెయ్యాలి? అని ఆలోచించాడు. పేతురు అలా ఆలోచిస్తూనే అన్నాగారి ఇంటి ప్రవేశద్వారము వద్ద బయట నిలుచున్నాడు. లోపలికి వెళ్ళిన యోహాను మరలా పేతురు కోసం బయటికి వచ్చి పేతురుకు సైగచేశాడు. పేతురు రాగానే ద్వారపాలకునికి సైగచేసి లోపలికి తీసుకొనివెళ్ళాడు.

# North East West South వార్తలు

## పురాతన క్రైస్తవ లైబ్రరీ కాల్చివేత

**క్రిస్టియన్ న్యూస్, 21 జనవరి 2014, లెబనాన్ :** బీరుట్ నగరంలో గల చారిత్రక (పురాతన) లైబ్రరీని ఒక ముస్లిం వర్గంవారు తగులబెట్టారు. ముస్లింల వ్యతిరేక గ్రంథాలు ఏవో కొన్ని ఉన్నాయనే వంకతో విప్లవాన్ని లేవతీశారు. అయితే క్రైస్తవుడైన లైబ్రరీ ఓనరు ముస్లింలకు, వారు చెప్పే వివాదాస్పద గ్రంథాలు వారికి చూపి అటువంటి వ్యతిరేకత ఆ గ్రంధ్రాలలో లేవని వారికి నిర్ధారించారు. అయినా ఆగ్రహం ఆపుకోలేక గ్రంథాలయాన్ని కాల్చేశారు. అయితే ఆ లైబ్రరీలో పురాతన గ్రంథాలు, తాళపత్రాలు, ఇంకా చారిత్రక పుస్తకాలు ఎన్నో సుమారు 60 వేల పురాతన గ్రంథాలు కాల్చివేశారు. దీనిలో పురాతన చేవ్రాతలతో ఉన్న గ్రంథాలు కూడా ఉన్నాయి. ఇక్కడ తూర్పు మధ్య దేశాల్లో ఒకటైన ఈ లెబనాన్ దేశంలో 32శాతం క్రైస్తవులు నివశించటం గమనించదగ్గ విషయం. అయినా ఇటువంటి దుర్ఘటనలు ఎంతో విచారం. చరిత్రను తెలిపే ఇటువంటి గ్రంథాలయాలు కాపాడబడాలే కాని కాల్చివేతకు గురికారాదు. ఎందుకంటే పూర్వం జరిగినవి తెలియజేసే ఇటువంటి భాండాగారాలు పోతే మనుగడ కోల్పోయినట్లే. ఇది ప్రజలు గమనించి సంస్కృతిని తెలిపే చరిత్రను కాపాడుకోవాలి.

## ఆఫ్రికాలో...

**క్రిస్టియన్ న్యూస్, డిశెంబరు 2013 సెంట్రల్ ఆఫ్రికా :** బాంగ్వినగరంలో చాలామంది క్రైస్తవులతో పాటు ముగ్గురు పాస్టర్లని కూడా అత్యంత పాశనికంగా చంపారు. వీరు పాస్టరు. రేమాండ్ దోయి వయస్సు 46 సంవత్సరములు, పాస్టరు ఎలీషా జామా వయస్సు 33 సంవత్సరములు, జీవ్ లూయిస్ మకంబా వయస్సు 48 సంవత్సరములు. ముస్లిమ్ దుండగులు ఈ చర్యకు పాల్పడ్డారు. వీరు అత్యంత దారుణంగా ఇళ్ళిల్లు తిరిగి బయటికి లాగి పిల్లా పాపలందరిని వయస్సుతో నిమిత్తం లేకుండా 400 మందిని పొట్టన పెట్టుకున్నారు. బాంగ్వి వీధులన్ని శవాలతో రక్త సిక్తంగా నిండిపోయాయి. ఈ సన్నివేశం అత్యంత కిరాతకంగలి, ఘోరంగా జరిగింది. దీని వెనుక రాజకీయ దురుద్ధేశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

## నైజీరియాలో క్రైస్తవుల ఊచకోత

**ఫిబ్రవరి 21, నైజీరియా :** ఫిబ్రవరి 15 అర్ధరాత్రి నైజీరియా దేశంలోని బోర్నో రాష్ట్రంలోని గౌజా జిల్లాలోని ఇజ్గీ గ్రామంలో సుమారు 100 మంది క్రైస్తవులు ఊచకోతకు గురయ్యారు. వివరాలు పరిశీలిస్తే "బోకో హరామ్" అనే పేరుగల ఇస్లామిక్ తీవ్రవాదులు గౌజా గ్రామంపై దాడిచేసి సుమారు 100మంది మగవారిని నిలువబెట్టి వారిపై కాల్పులు జరిపారు. అనంతరం గ్రామాన్ని దోచుకున్నారు. అదే రోజు బోర్నో మరియు అధమావ రాష్ట్రాలలోని గ్రామములపై దాడిచేశారు. బోకోహరామ్ అనే తీవ్రవాద గుంపు ఆల్ఖైదా అడుగుజాడల్లో నడిచే మరొక సంస్థ.